

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 02 జనవరి 2026 పేజీలు : 04


అనంతపురంలో అట్టహాసంగా

# నూతన సంవత్సరపు వేడుకలు

- నేతల ఇళ్ల వద్ద క్యూ కట్టిన అభిమానులు - ప్రభుత్వ కార్యాలయంలో ఉద్యోగుల ఆనంద హేళ

**అనంతపురం, డిసెంబర్ 1, (ప్రభాతవార్త బ్యూరో)**

జిల్లా కేంద్రమైన అనంతపురంలో గురువారం అట్టహాసంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. బుధవారం రాత్రి ప్రారంభం అయిన వేడుకలు గురువారం రాత్రి వరకు కొనసాగాయి. జిల్లా కేంద్రమైన అనంతపురం తో పాటు ఇతర పట్టణాలు, మండలాల్లోనే కాకుండా గ్రామాల్లో కూడా అన్ని వర్గాల ప్రజలు నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. కేకులు కట్ చేసి ఒకరినొకరు స్వీట్లు తినిపించుకున్నారు.

కుటుంబ సభ్యులతో ఆనందంగా గడిపారు. గుళ్ళు ,గోపురాలు, ప్రార్థన మందిరాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

గత ఎడాది చేపట్టిన కార్యక్రమాలు, పెండింగ్ పనులను సమీక్షించుకొని 2026లో ఏమి చేయాలన్నది ప్రణాళికల రూపొందించుకున్నారు. సామాన్య కుటుంబాలు కూడా ప్రణాళికల రూపొందించుకోవడం విశేషం. అనంతపురం నగరంలో టిడిపి, వైసిపి, జనసేన, బిజెపి, సిపిఐ, సిపిఎం నేతలు, ఆయా పార్టీల కార్యాలయ వద్ద నూతన సంవత్సరపు వేడుకలను జరుపుకున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల వద్ద కూడా నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

అంధత్వం అవహేళన చేసినా....

## ప్రపంచాన్ని గెలిచి చూపించింది



కెప్టెన్ దీపికా కు సన్మానిస్తున్న మాజీ మంత్రి రఘువీరారెడ్డి

**మడకశిర టౌన్ జనవరి 1 ప్రభాతవార్త**

అంధత్వం అవహేళన చేసినా అంధుల మహిళ కెప్టెన్ దీపిక ప్రపంచాన్ని గెలిచి చూపించిందని మాజీ మంత్రి రఘువీరారెడ్డి తెలిపారు. కన్ను పోయి పాఠశాల పోతే అంధురాలని తోటిపిల్లలు గేలి చేశారు. అన్ని అవమానాలు ఎదుర్కొని పట్టుదలతో టీ20 అంధుల క్రికెట్ కప్ కెప్టెన్ దీపిక ప్రపంచాన్నే గెలిచిందని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ మంత్రి, సీడబ్ల్యూసీ మెంబర్ నీలకంఠాపురం రఘువీరారెడ్డి పేర్కొన్నారు. ఇటీవల అంధుల టీ20 ప్రపంచకప్ క్రికెట్‌లో సత్యసాయి జిల్లా అమరాపురం మండలానికి చెందిన కుమారి దీపికా భారతదేశ జట్టు తరపున ఆమె కెప్టెన్‌గా వ్యవహరించారు. జట్టును విశ్వవిజేతగా నిలిపారు. దీంతో దేశవ్యాప్తంగా ఆమె పేరు మారుమ్రోగి పోయింది. అయితే మడకశిర మండలం నీలకంఠాపురంలో గురువారం దీపికకు మాజీ మంత్రి రఘువీరారెడ్డి, జిల్లాపరిషత్ హైస్కూల్ సిబ్బంది కలిపి సన్మానసభ ఏర్పాటు చేశారు. ఈ సభలో దీపికా గురువు మహంతేష్ పాల్గొన్నారు. సభలో రఘువీరారెడ్డి మాట్లాడుతూ మన రాష్ట్ర, దేశాలకు పేరు తెచ్చిన ఆమెను అభినందించారు. ముఖ్యంగా కర్ణాటకలో సమర్థనం ఫౌండేషన్ పేరుతో దివ్యాంగులకు సేవలందిస్తున్న దీపిక గురువు మహంతేష్‌ను కొనియాడారు. ఎవరైనా సరే ఒక ఉన్నతస్థానికి ఎదిగారంటే దానికి కారణం గురువేన న్నారు. ఆయన దివ్యాంగుల కోసం 29 పాఠశాలలు నిర్వహిస్తున్నారన్నారు. వీటి ద్వారా 10000మంది దివ్యాంగులను ఆదుకుంటున్నారని పేర్కొన్నారు. శిలగా ఉన్న ఒక గ్రామీణ అమ్మాయిని సేవ నిరతి కలిగిన ఓ మనిషిగా దీపికను తీర్చిదిద్దిన శిల్పి మహంతేష్ అని చెప్పారు. కాళ్లు చేతులు లేని, చెవులు వినపడని, మాటలు రాని, తల్లిదండ్రులు లేని వారిని చూసిని రక్తం పంచుకు పుట్టినవారే చీదరించుకుం టున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో వీరిని దగ్గరకు తీసుకుని ఆదరిస్తున్న మహనీయుడు మహంతేష్ కు శిరస్సు వంచి ధన్యవాదాలు తెలియజేశారు. దీపిక ఎక్కడ, అమరాపురం ఎక్కడ.. శ్రీలంక ఎక్కడ.. ప్రపంచమెక్కడ... ఈ ఘనత సాధించడానికి మహంతేష్ కారణమని వాఖ్యానించారు. ఆయనకు భగవంతుడు వందలు, వేల దీపికలను తయారు చేసే శక్తి ఇవ్వాలని ఆయన దేవుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. అలాగే మట్టిలో మాణిక్యాన్ని గుర్తించి డిగ్రీ వరకు ఎన్నో అవమానాలు ఎదుర్కొని పట్టుదలతో ఆడి భారతదేశపు ఖ్యాతిని వ్యాపింపజేసిన దీపికకు కేంద్ర ఆదాయపన్నుల శాఖలో ఉద్యోగాన్ని ఇచ్చిన ప్రధానమంత్రి నరేంద్రమోదీని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. దీపిక సేవానిరతి బేష్... తాను మంత్రిగా ఉండగా తన నియోజవర్గంలోని పల్లెపల్లెకు తారు రోడ్డును వేయించామని గుర్తు చేశారు. కానీ అమరాపురంలోని పల్లెకు రోడ్డు వేయడం తన చేతకాక పోయింది... కానీ నిరుపేద అయిన అమ్మాయి దీపిక ఉప ముఖ్యమంత్రి ని కలిసినప్పుడు మీకు ఏం కావాలి కోరుకోమంటే తన సొంతానికి ఏమీ కోరకుండా తన ఊరికి రోడ్డు కావాలని నిస్వార్థంతో కోరడం అమ్మాయి సేవానిరతికి నిదర్శన మన్నారు. ఆరున్నర కోట్ల రూపాయలు రోడ్డు కోసం సాధించుకువచ్చిందని కొనియాడారు. సమాజంలో ప్రతి ఒక్కరూ కూడా ఎప్పుడూ తాము సంపాధించడమే కాదు తోటివారికి సహాయపడాలని కోరారు. ఆ అమ్మాయి కలెక్టర్ కావాలనే ఆకాంక్ష ఉందని పాస్ చేయించే శక్తి తమకు లేదని.. పట్టుదలతో చదివి సాధించాలని అందుకు సహకారం అందిస్తామని తెలిపారు. అనంతరం దీపికకు లక్ష రూపాయలు, సమర్థనం ఫౌండేషన్‌కు లక్ష రూపాయలు చెక్కులు అందజేశారు. గురువే దైవం అని దీపిక అన్నారు. దీపిక కు కన్ను లేదని ఊరిలోనే అవమానాలు ఎదుర్కొన్నానని తమ తల్లిదండ్రులు కూలికి పోయి చదివిం చారని చెప్పారు. అమ్మనాన్నలు కూలికి పోయి పరీక్ష ఫీజలు కట్టారని ఆవేదనతో తెలిపారు. తల్లిదండ్రులు ఎంతో నమ్మకంతో తమను చదివి స్తారని వారి నమ్మకాన్ని వమ్ము చేయక చదవాలని విద్యార్థులను కోరారు. ఈ సమయంలో సమ ర్థనం ఫౌండేషన్ నా గురువు మహంతేష్ తన లోని ఆసక్తి గమ నించి అటువైపుగా ప్రోత్స హిం చడంతోనే ఇది సాధ్యమైందన్నారు. ఇది విజయం గురువుకు అంకితమన్నారు.



సభలో ప్రసంగిస్తున్న మాజీ మంత్రి రఘువీరారెడ్డి

## నూతన సంవత్సరంలో అన్నింటా శుభాలు కలగాలి..!

- ❖ రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్
- ❖ ఉరవకొండ టీడీపీ కార్యాలయం, పి.కౌకుంట్లలో అంబరాన్నంటిన నూతన సంవత్సరం సంబరాలు
- ❖ పార్టీ, నాయకులు, కార్యకర్తలు ఏర్పాటు చేసిన భారీ కేక్‌లు కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి
- ❖ మంత్రిను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ శ్రేణులు, అధికారులు, అనధికారులు



ఉరవకొండలో టీడీపీ కార్యాలయంలో తనయులతో కలిసి కేక్ కట్ చేస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్, మంత్రికు కేక్ తినిపిస్తున్న టీడీపీ నాయకులు

**ఉరవకొండ, జనవరి 1 ప్రభాతవార్త**

నూతన సంవత్సరంలో అన్నింటా శుభాలు కలుగాలని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆకాంక్షించారు. 2026 నూతన సంవత్సరం ప్రారంభ వేడుకలు గురువారం ఉరవకొండ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంతోపాటు పెద్ద కౌకుంట్లలోని తన స్వగృహంలో అట్టహాసంగా జరుగగా మంత్రి తన తనయుడు పయ్యావుల విజయసింహ, పయ్యావుల విక్రమసింహలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు, అధికారులు ఏర్పాటు చేసిన కేక్‌లను కట్ చేసి ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ శ్రేణులతోపాటు వివిధ శాఖల అధికారులు, అనధికారులు పెద్దఎత్తున తరలివచ్చి మంత్రికు పుష్పగుచ్చాలు, నోటు పుస్తకాలు తదితరాలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి తనను కలవడానికి వచ్చిన వారందరినీ ఆప్యాయంగా పలుకరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల అధ్యక్షులు ఎన్.విజయభాస్కర్, కార్యదర్శి మోపిడి గోవిందు, పట్టణ అధ్యక్షులు మాదినేని రామాంజినేయులు, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మెన్లు రేగటి నాగరాజు, దేవినేని పురుషోత్తం, మాజీ ఎంపీపీ కె.జె.కుళ్లాయప్ప, సీనియర్ నాయకులు ప్యారం కేశవానంద, యర్రగుంట్ల వెంకటేష్, చాబాల ఎర్రిస్వామి, నెట్టం రాంబాబు, యేళ్ళ తిమ్మప్ప, పి.రాజేష్, ఆమిద్యాల రాజశేఖర్, బి.రామాంజినేయులు, ఈడిగ వేణుగౌడ్ పాల్గొన్నారు.



మంత్రికి శుభాకాంక్షలు తెలుపుతున్న తహశీల్దార్ సిబ్బంది



మంత్రి పయ్యావుల కేశవ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న ఇంటెలిజెన్స్ అధికారులు



పోలీస్ సిబ్బంది ఏర్పాటు చేసిన కేక్ కట్ చేస్తున్న మంత్రి పయ్యావుల

## తాడిపత్రి బాగుండాలని దీక్ష చేపట్టిన జె.సి ప్రభాకర్‌రెడ్డి

- తాడిపత్రి మున్సిపాలిటీని రాష్ట్రంలో నెంబర్-1 స్థానంలో ఉంచాలన్నదే తన లక్ష్యం
- మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి



ప్రజలతో మాట్లాడుతున్న మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి

**తాడిపత్రిఅర్బన్, జనవరి 1 ప్రభాతవార్త**

తాడిపత్రి బాగుండాలన్న నినాదంతో మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి తాడిపత్రి పట్టణంలోని గాంధీ సర్కిల్‌లో గురువారం ఒక్క రోజు నిరసన దీక్ష చేపట్టారు. తాడిపత్రి మున్సిపాలిటీని రాష్ట్రంలో నెంబర్-1 స్థానంలో వుంచాలన్న ఉద్దేశంతో చేపట్టిన దీక్షకు ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. జె.సి ప్రభాకర్‌రెడ్డి నా నిరసన ప్రజల బాగుకోసం అంటూ కరపత్రాన్ని ముద్రించి ప్రజలకు పంపిణీ చేశారు. మీ ఇంటి ముందు శుభ్రంగా ఉంచుకోవాలని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలో ప్లాస్టిక్ స్ప్వూన్లు, గాజులు, శానిటరీ నాప్‌కిన్స్, చిన్నపిల్లల డైపర్లు, షాంపూ ప్యాకెట్లు వేయవద్దన్నారు. కేవలం ఇంటిలో గిన్నెలు కడిగిన, స్నానం చేసిన, దుస్తులు శుభ్రం చేసిన, టాయిలెట్ నీటిని మాత్రమే అండర్‌డ్రైనేజీలో వెళ్లేలా చూసుకోవాలన్నారు. అందరూ ఒక మొక్కను నాటి సంరక్షించాలని, తమ వీధిలో ఒక కమిటీగా ఏర్పడి వీధిని శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. చెత్తను శుభ్రం చేసేందుకు ఎవరు ముందుకు రావడం లేదని భవిష్యత్తులో ఎవరూ రారని దీనివల్ల మీ పిల్లలకు చాలా కష్టాలు వస్తాయన్నారు. రోడ్డుపైన వాహనాలు అడ్డంగా నిలపకుండా ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చేయాల్సిన బాధ్యత అందరిపైన ఉందన్నారు. ఇవన్నీ చేయడానికి పైసా డబ్బులు ఖర్చు కావని భావితరాల కోసం ఖచ్చితంగా పాటించాల్సిందేనన్నారు. ప్రజలందరి సహాయంతో మన ఊరిని బాగు చేసుకుందామని అన్ని పాటిస్తే తాడిపత్రి నందనవనంగా మారుతుందని పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు మొదలైన దీక్ష సాయంత్రం 5 గంటలకు ముగిసింది. దీక్ష మొదట్లో 20 శాతం మాత్రమే స్పందన వచ్చిందని సాయంత్రం అయ్యేసరికి 50 శాతం మంది ప్రజలు దీక్షపై చర్చించుకున్నారని దీనివల్ల తాను 50 శాతం సక్సెస్ అయినట్లు పేర్కొన్నారు. దీక్షలో కూర్చున్నప్పుడు టిడిపి నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు, పట్టణ ప్రజలు ఆయన వద్దకు వచ్చి సంఘీభావం ప్రకటించారు. తాడిపత్రి మున్సిపాలిటీకి దాదాపు 2 వేల కోట్ల రూపాయల ఆస్తులు ఉన్నాయని రాష్ట్రంలో ఏ మున్సిపాలిటీకి ఇంత ఆస్తులు లేవన్నారు. మున్సిపాలిటీకి ప్రతి సంవత్సరం దాదాపు 3 కోట్ల రూపాయల ఆదాయం వస్తోందని దానిని మరో కోటి రూపాయలు పెంచేలా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. భూగర్భ మురుగునీటి వ్యవస్థ వల్ల వచ్చిన నీటిని శుద్ధి చేసి పట్టణ సమీపంలోని అర్జాస్ స్టీల్ ప్లాంటుకు సరఫరా చేసి ఆదాయం వచ్చేలా ఏర్పాట్లు చేశామన్నారు. సోలార్ ద్వారా 26 లక్షల రూపాయలు ఆదాయంతో పాటు, శానిటేషన్ ద్వారా మరో 25 లక్షల రూపాయల ఆదాయం వచ్చేలా ప్రణాళికలను రూపొందించి అమలు చేస్తున్నామని ఆయన తెలియజేశారు.



దీక్షకు సంఘీబావం తెలుపుతున్న టిడిపి నాయకులు

## ఎస్.బి.ఐ. భారీ దోపిడీ కేసు ఛేదించిన పోలీసులు

- మొత్తం రూ 5.50 కోట్ల రికవరీ - వెల్లడించిన సత్యసాయి జిల్లా ఎస్.పి.

**హిందూపురం జనవరి 1 ప్రభాతవార్త**

ఐదు నెలల కిందట దేశవ్యాప్తంగా సంచలనం కలిగించిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో 12 కేజీల బంగారు భారీ దోపిడీ కేసును హిందూపురం పోలీసులు చేదించారు. సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ గురువారం హిందూపురం ఆప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ నందు మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. గతేడాది జులై 27 న హిందూపురం మండలం కర్ణాటక రాష్ట్ర సరిహద్దులో ఉన్న తూముకుంట పారిశ్రామిక వాడలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నందు దోపిడీ జరిగింది. ఈ ఘటనలో దాదాపు 12 కేజీల బంగారు ఆభరణాలు, లక్షలాది రూపాయల సొమ్ము చోరీ జరిగింది. డి.ఎస్.పి మహేష్ నేతృతంలో అప్గ్రేడ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు, పోలీస్ బృందం పెద్ద ఎత్తున ఢిల్లీ, హర్యానా, రాజస్థాన్ ప్రాంతాలకు వెళ్లి విచారణ చేపట్టి రెండు నెలల కిందట రెండు కేజీల బంగారం రికవరీ చేశారు. ఈ క్రమంలో ఈ కేసు విచారణను మరింత ముమ్మరం చేశారు. కాగా ఏడాది కిందట కోయంబత్తూర్ జైలులో హర్యానాకు చెందిన అనిల్ కుమార్, రాజస్థాన్ చెందిన ఇషార్ ఖాన్ మధ్య స్నేహం ఏర్పడి భారీ దోపిడీలు చేయాలని నిర్ణయించారు. వీరిద్దరూ జైలు నుంచి విడుదలయ్యాక ఒక ద్విచక్ర వాహనం తీసుకొని ఐదు ఆరు నెలలపాటు 14000 కిలోమీటర్ల వరకు వివిధ రాష్ట్రాల్లో తిరుగుతూ రెక్కీ నిర్వహించి చివరకు హిందూపురం సమీపంలోని తూముకుంట స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ను సెలెక్ట్ చేసుకున్నారు. వీరిద్దరూ ఇక్కడ దోపిడీకి పాల్పడి బెంగళూరు మీదుగా ఢిల్లీకి పారిపోయారు. విచారణలో అనిల్ కుమార్ పోలీసులకు చిక్కడంతో మొదట్లో రెండు కేజీల బంగారం రికవరీ అయింది. ఈ విషయం తెలుసుకొని తనను కూడా ఏపీ పోలీసులు అరెస్టు చేస్తారన్న భయంతో ఇషార్ ఖాన్ ఓ పాత కేసులో అక్కడి పోలీసులకు లొంగిపోయి జైలుకు వెళ్లాడు. అక్కడి కోర్టులో పిటి వారెంట్ ను వేసి అతడిని అదుపులోకి తీసుకొని విచారణ నిర్వహించామని ఎస్పీ చెప్పారు. తన బ్యాచ్ మెంట్ ఐపీఎస్ ల సహకారంతో, అక్కడి స్థానిక పోలీసుల సహకారంతో కేసును చేదించామని చెప్పారు. ఇతడి నుంచి మూడున్నర కేజీల బంగారం రికవరీ చేశారు. కాగా చోరీ అయిన దాదాపు 12 కేజీలలో కరిగించిన తర్వాత బంగారం 10.3 కేజీలు అయిందని చెప్పారు. ఇప్పటిదాకా మొత్తం 5.5 కేజీల బంగారం రికవరీ చేశామని అన్నారు. నేపాల్ లో అనిల్ కుమార్ జూదం ఆడి భారీగా ఖర్చు చేశాడని మరోవైపు ఇషార్ కాన్ రెండు జెసిబి లు కొని ఇంటి నిర్మాణం తన ప్రాంతంలో చేపట్టాడన్నారు. మిగిలిన సొత్తు రికవరీకి కోసం ప్రాపర్టీ అటాచ్మెంట్ చేసేందుకు ఆ రాష్ట్రాల ప్రభుత్వాలతో ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. ఈ కేసును చాలెంజిగా తీసుకొని చేదించిన డి.ఎస్.పి మహేష్, సిఐ ఆంజనేయులును ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. బ్యాంకుల్లో వాచ్మెన్లను నియమించుకోవాలని, అలారం ఏర్పాటు చేసుకొని, సీసీ కెమెరా ల హార్డ్ డిస్కను తగిన విధంగా భద్రత పరుచుకునేందుకు బ్యాంకు యాజమాన్యాలు చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. ఎక్కడైనా అనుమానితులు పై సమాచారం ఉంటే పోలీసులకు చెప్పాలని ఎస్పీ కోరారు.



భారీ రికవరీని వివరాలు చెబుతున్న ఎస్పీ సతీష్

## శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రంలో ఆదర్శంగా నూతన సంవత్సర వేడుకలు

సేవాదృక్పథంతో స్పందించిన ప్రతి ఒక్కరికి శుభాభివందనాలు! : జిల్లా కలెక్టర్ ఏ.శ్యాం ప్రసాద్

**శ్రీ సత్యసాయిజిల్లా, జనవరి 01, ప్రభాతవార్త ప్రతినిధి:**

2026 నూతన సంవత్సర వేడుకలను సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో కలెక్టరేట్ నందు అధికారులు ఆదర్శవంతంగా నిర్వహించారు. సేవా భావంతో ఈ నూతన సంవత్సరాన్ని ప్రారంభించాలన్న జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ పిలుపుకు అనూహ్యమైన, హృదయపూర్వక స్పందన లభించింది. గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడానికి వచ్చిన అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంస్థల ప్రతినిధులు, ప్రముఖులు సంప్రదాయానికి భిన్నంగా సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. జిల్లా కలెక్టర్ ఇచ్చిన పిలుపు మేరకు ఈసారి పూలదండలు, పూల బొకేలు, కేకులు, శాలువాలకంటే సమాజానికి నిజంగా ఉపయోగపడే సేవలకే ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ఈ పిలుపును గౌరవించిన వారు నూతన సంవత్సర శుభాకాంక్షలతో పాటు జిల్లాలోని సంక్షేమ హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులకు ఉన్నత ఉద్యోగ పోటీ పరీక్షలకు ఉపయుక్తమైన పుస్తకాలు, అవసరంలో ఉన్నవారికి బెడ్‌షీట్లు, పోషకాహార కిట్లు అందజేయడంతో పాటు నగదు, వస్తువుల రూపంలో స్వచ్ఛందంగా ఆర్థిక సహాయాన్ని అందించారు. ముఖ్యంగా టీబీ పేషంట్స్ కు రూ.1,26,500.00 విలువ చేసే మెడికల్ కిట్లను, విద్యార్థుల కొరకు రూ. 86,533.00 విలువచేసే కాంపిటీటివ్ బుక్స్‌ను, రూ.49,600 విలువచేసే బ్లాంకెట్లను అందించారు. కాంపిటీటివ్ బుక్స్ కొరకు ఇచ్చిన డొనేషన్స్ వలన 26 కళాశాల వసతి గృహాలలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు, అలాగే కళాశాల వసతి గృహాలలోని 1868 విద్యార్థిని విద్యార్థులకు తొలిసారి బేడీషిట్ కార్పెట్స్ ఇవ్వడం జరుగుతుంది. తన పిలుపుకు సహృదయతతో స్పందించిన ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఇలాగే ప్రతి ఒక్కరూ సేవాభావంతో ముందుకు రావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.



కలెక్టర్ మరియు జెసిలకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు



విద్యార్థులకు సామాగ్రి పంపిణీ చేస్తున్న జిల్లా కలెక్టర్, జెసి

## జిల్లా కలెక్టర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే, మాజీ మంత్రి

**పుట్టపర్తి టౌన్, జనవరి01, ప్రభాతవార్త**

ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ కు పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి లు పూల మొక్కలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

సత్యసాయి జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తోపాటు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి లు మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఈ నూతన సంవత్సరంలో జిల్లా మరింత అభివృద్ధి చెంది ప్రగతి పథంలో ముందుకు నడవాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు దిగ్విజయంగా ప్రజలకు అందిస్తూ సుపరిపాలనకు శ్రీకారం చుట్టాలని కలెక్టర్ శ్యాంప్రసాద్ ను కోరారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు విద్యుత్ ఎస్ ఈ సంపత్ కుమార్, ఈ ఈ, డీఈ లు ఇతర శాఖ అధికారులు పాల్గొన్నారు.



జిల్లా కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే మాజీమంత్రి

## ఘనంగా ఆంగ్ల నూతన సంవత్సరం వేడుకలు

**డి.హిరేహాళ్ జనవరి 1 ప్రభాతవార్త**



వాల్మీకి సంఘం అధ్యక్షులను సన్మానిస్తున్న దృశ్యం

ఆంగ్ల నూతన సంవత్సరం 2026 ను పురస్కరించుకొని రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవాసమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప నివాసానికి భారీ సంఖ్యలో అభిమానులు తరలివచ్చారు. గురువారం రాయదుర్గం పట్టణంలోని వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షుల వారి స్వగృహంలో ఆ సేవా సమితి ఉపాధ్యక్షులు మలకన్న, కార్యదర్శి ఎన్. టి. సిదప్ప, సభ్యులు, లక్ష్మీనారాయణ హమాలి యూనియన్ ఉపాధ్యక్షుడు గొల్ల నాగరాజు, సభ్యులు, డీలర్ల సంఘం అధ్యక్షులు సత్తి, కార్యదర్శి పసుపులేటి వెంకటేశులు, సభ్యులు ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఆయా సంఘాల నేతలు, సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నియోజకవర్గంలోని డి.హీరేహాళ్, బొమ్మనహాళ్, గుమ్మగట్ట, రాయదుర్గం, రాయదుర్గం మండలం, కనేకల్ మండలాల నుండి కుల, మత, రాజకీయాల కతీతంగా బండి అభిమానులు, ఆయా సామాజిక వర్గాలకు చెందిన ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి అధ్యక్షులను సన్మానించి నూతన సంవత్సర శుభాభివందనాలు తెలిపారు. పట్టణంలోని పలువురు ప్రింట్, ఎలక్ట్రానిక్ విలేకరులు వాల్మీకి సంఘం అధ్యక్షులను కలుసుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ నూతన సంవత్సర వేడుకల్లో కేక్ కట్ చేసి వేడుకల్లో పాల్గొన్న వారందరికీ పంచిపెట్టి అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వాల్మీకి సంఘం అధ్యక్షుడు మాట్లాడుతూ 2026 నూతన సంవత్సరంలో ఆ భగవంతుడు మంచి వర్షాలు కురిపించి ప్రకృతి రైతులకు అనుకూలంగా సహకరించాలని, పంటలు దిగుబడి బాగా రైతుకు అందాలని ఆయన ఆకాంక్షించారు. రైతు సుఖం, సంతోషం, ఆనందం ఆర్యవర్ధనంలో సమాజానికి ఎంతో మేలు జరుగుతుందని రైతు అభివృద్ధి దేశానికి అభివృద్ధి తోడు అవుతుందన్నారు. రైతులకు పంటలు బాగా పండి దేశానికి శాంతి చేసేలా ఆ వరుణ దేవుడుని కోరుకుంటున్నానని ఆయన ఈ సందర్భంగా అభిప్రాయం వ్యక్తం చేశారు. దూర ప్రాంతాల నుండి ఇక్కడికి విచ్చేసి తనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ఆయన అభినందనలు తెలియజేశారు.



వాల్మీకి సంఘం అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలుపుతున్న వాల్మీకి సంఘం సభ్యులు

## ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆదేశాలతో గ్రామాల్లో అభివృద్ధి బాట

**తాగునీటి కష్టాలకు చెక్ మినీ నీటి ట్యాంక్ ప్రారంభం**

**ప్రజా సేవే లక్ష్యం-సర్పంచ్ మల్లెల వనిత మల్లికార్జున**

**బ్రహ్మసముద్రం జనవరి 1 ప్రభాతవార్త**



మినీ తాగునీటి ట్యాంకును ప్రారంభిస్తున్న దృశ్యం

మండలంలోని సంతే కొండాపురం గ్రామంలో ఎస్సీ కాలనీ ప్రజలు చాలా ఏళ్ల నుండి ఎదుర్కొంటున్న తాగునీటి సమస్య కు శాశ్వత పరిష్కారంగా ఇబ్బందులను తీర్చేందుకు ఏర్పాటు చేసిన అదనపు నీటి ట్యాంక్‌ను గురువారం ఘనంగా ప్రారంభించారు. కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ మల్లెల వనిత మల్లికార్జున ఈ నీటి ట్యాంక్‌ను ఏర్పాటు చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు, సర్పంచ్ మల్లెల వనిత మల్లికార్జున సింగిల్ విండో అధ్యక్షులు అంకె ఓబులేష్ కలసి ట్యాంక్‌ను ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో నీటి సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు నిరంతరం కృషి చేస్తున్నారని, అందులో భాగంగానే ఈ ట్యాంక్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజల ప్రాథమిక అవసరాల తీర్చడమే ధ్యేయంగా గ్రామ పంచాయతీ పనులు చేపడుతోందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పార్టీ కార్యకర్తలు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**గుమ్మఘట్ట జనవరి 01 ప్రభాతవార్త**



నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న షాలేము మినిస్ట్రీ సంఘ సభ్యులు

షాలేము మినిస్ట్రీస్ ద్వారా 2026 నూతన సంవత్సరము శుభాకాంక్షలు తెలిపారు దేవుని కృపలో గురువారం నూతన సంవత్సర వేడుకలు సందర్భంగా మండల పరిధిలోని ఎస్ కొత్తపల్లి మరియు ఆయా గ్రామాలలో నూతన సంవత్సరం సందర్భంగా వేడుకలును ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్ కొత్తపల్లి గ్రామంలో షాలేము మినిస్ట్రీ ద్వారా ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకలు కేక్ కట్ చేసి పంచిపెట్టారు భోజనం విందు ఏర్పాటు చేసి నూతన వస్త్రాలు ధరించి మండల వ్యాప్తంగా ఘనంగా జరిగించారు ఈ సందర్భంగా దైవజనులు గోనభావి జాన్ పాల్ మాట్లాడుతూ ప్రజలందరూ దీర్ఘాయువు,కలిగి శాంతి సమాధానాలతో నిండు ఆరోగ్యాలతో జీవించు లాగున ప్రతి కుటుంబంలో ఈ నూతన సంవత్సరములో సంతృప్తికరమైన జీవితాలలో ఉండు లాగున భవిష్యత్ కాలము లలో ఇంకనూ అనేక ఆశీర్వాద అభివృద్ధి మార్గాలలో యేసుక్రీస్తు ప్రభువు అందుకు అనుగ్రహించాలని ఈ ప్రకారము ఆ క్రీస్తు ప్రభువు దయచేయాలని ప్రత్యేక ప్రార్థనలు చేస్తూ ప్రజలందరికీ 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు షాలేము మినిస్ట్రీస్ సంఘం సభ్యులు నాయకులు గోనబావి జాన్ పాల్ జాన్సన్ మరియు సువార్తమ్మ పిలిపి లేటు కుటుంబ సభ్యులు మరియు జీసస్ గ్రేస్ సహాయనిధి పరిచర్య బృందం తెలియజేశారు గుమ్మగట్ట ఆర్ ,కొత్తపల్లి గోనబావి బిటి ప్రాజెక్ట్, కొనపురం అనేక గ్రామాలలో ప్రజలందరూ పెద్ద ఎత్తున ఐక్య భావము కలిగి ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు ఎంతో ఆనందంగా గడిపారు ఈ కార్యక్రమంలో యాకోబు డేవిడ్ తిమోతి షడ్రక్ సమూయేలు ఇస్సాకు తదితరులు పాల్గొన్నారు

## చర్చ్‌లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు..

**శెట్టూరు, జనవరి 01 ప్రభాతవార్త**



వాక్యాన్ని బోధిస్తున్న బోధకులు

మండల పరిధిలోని అన్నుపల్లి గ్రామంలో ఉన్న శారోన్ న్యూ జేరుషాలేం చర్చ్ నందు నూతన సంవత్సరం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా నూతన సంవత్సరం మొదటి రోజు కనుక భక్తులందరూ 2026సంవత్సరం జనవరి01వతేది గురువారం అందరూచర్చ్ లో కూడుకొని ప్రార్థనలు చేశారు. అనంతరం దైవజనులు అబ్రహం, ప్రదీప్ పాల్ లు వ్యాఖ్య ఉపదేశం చేశారు.కాగా యేసుక్రీస్తు సర్వ మానవాళి కొరకు కల్వరిసిలువలో తన రక్తాన్ని చిందించటం ద్వారా పాపా విముక్తి కలుగుతున్నారు.మానవు న్లదరూ క్రీస్తు ప్రేమను మానవుల పట్ల ఎలాగైతే చూపాడో అలానే ప్రేమ,శాంతి, అనురాగాలతో,సమాజంలో ఉండాలన్నారు.అందరూ కలసి ఒకరినొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకొని ఎంతో సంతోషంగా, ఆనందంగా, గడుపుకొన్నారు.ఈ కార్యక్రమంలో,పాస్టర్లు ఇజ్రాయిల్, చిన్నారావ్, శామ్యూల్, ఇస్సాక్,తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణదుర్గం నియోజకవర్గ వర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

**తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో ప్రార్థించిన ఎమ్మెల్యే సురేంద్రబాబు**

**కళ్యాణదుర్గం జనవరి 1 ప్రభాతవార్త**



తిరుపతిలో శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో ఎమ్మెల్యే సురేంద్రబాబు

నూతన సంవత్సరం సందర్భంగా కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు తిరుపతి పుణ్యక్షేత్రంకు వెళ్లి శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో గడిపారు. ఈ సందర్భంగా శ్రీవారిని ప్రత్యేక దర్శనం చేసుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కళ్యాణదుర్గం నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి ఒక వీడియోను విడుదల చేశారు. కళ్యాణదుర్గం నియోజకవర్గ ప్రజలు నూతన సంవత్సరములో సుఖశాంతులతో, సౌభాగ్యంతో మెలిగేలా శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీర్వదించాలని ప్రార్థించినట్లు పేర్కొన్నారు.

## వైసీపీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకల సందడి

**కళ్యాణదుర్గం జనవరి 1 ప్రభాతవార్త**



వైసీపీ కార్యాలయంలో సమన్వయకర్త తలారి రంగయ్యకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

కళ్యాణదుర్గం పట్టణములోని ఎస్ సి పి కార్యాలయంలో సమన్వయకర్త తలారి రంగయ్య నూతన సంవత్సరం వేడుక సందర్భంగా ప్రజలకు కార్యకర్తలకు నాయకులకు అందుబాటులో ఉన్నారు. ఈ సందర్భంగా నియోజక వర్గంలోని అన్ని మండలాల నుండి వైసీపీ నాయకులు కార్యకర్తలు మండల కన్వీనర్లు అనుబంధ సంస్థల నాయకులు పెద్ద ఎత్తున వైసిపి కార్యాలయానికి తరలివచ్చి సమన్వయకర్త తలారి రంగయ్యను పూలమాలలతోనూ పుష్ప గుచ్చాలు ఇచ్చి శాలువులతో ఘనంగా సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వైసీపీ కార్యాలయం నాయకులు కార్యకర్తలతో సందడి చేసింది. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు దొడగట్ట నారాయణ న్యాయవాది హనుమంతరెడ్డి, ఎర్రి స్వామి, ఈడిగ సుధీర్, గోపారం శ్రీనివాసులు, గోళ్ళ సూరి తదితరులు కార్యకర్తలను సాదరంగా ఆహ్వానించి సమన్వయకర్త తలారి రంగయ్య చేతుల మీదుగా నూతన సంవత్సర కేకును కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## కొండపై నుండి గుండు జారిపడి బాలుడికి తీవ్ర గాయాలు

**-ప్రాథమిక చికిత్స అనంతరం జిల్లా కేంద్రం తరలింపు**

**ఉరవకొండ, జనవరి 1 ప్రభాతవార్త**



ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బాలుడు సమీన్

తోటి మిత్రులతో కలిసి కొండపై ఎక్కి ఆడుకొంటుండగా గుండు జారిపడి అమీన్ అనే 15 సంవత్సరాల వయసుగల బాలుడు తీవ్రంగా గాయపడిన ఘటన గురువారం ఉరవకొండ పట్టణంలో చోటు చేసుకుంది. బాలుడు, అతని కుటుంబ సభ్యుల ద్వారా తెలసిన మేరకు వివరాల్లోకి వెళితే... పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త లెనిన్‌బాబు కొడుకైన అమీన్ నూతన సంవత్సరం సందర్భంగా తన తోటి మిత్రులతో కలిసి స్థానిక రేణుకా ఎల్లమ్మ గుడి వెనుక వైపున గల కొండను ఎక్కి ఆడుకొంటుండగా రాపిడికి కొండపై నుండి ఒక గుండు ఒక్కసారిగా జారి అమీన్‌ను తాకుతూ కిందకు దొర్లింది. దీంతో అమీన్ రెండు కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే తోటి మిత్రులు బాలుడి కుటుంబ సభ్యులు, స్థానికులకు సమాచారం అందించగా వెంటనే వారు అక్కడికి చేరుకొని బాలుడిని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం వైద్యుల సూచనల మేరకు జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు బాలుడి కాలి నరాలు దెబ్బదిన్నాయని ఆపరేషన్ చేయాలని చెప్పినట్లు సమాచారం. కాగా భారీ రాతి గుండు బాలుడిని తాకుతూ దొర్లింది కానుక ప్రాణాపాయం తప్పిందని ఆదే మీదపడి ఉంటే ఘోరాన్ని ఊహించుకోలేమని స్థానికులు చెబుతున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కొండపై నుండి అనేక రాతి గుండ్లు కొన్ని జారుతున్నాయని అధికారులు అవి ఇళ్లపై పడకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## పెనుగొండ గ్రామం పేరు మార్చడంపై హర్షం



సమావేశంలో మాట్లాడుతున్న పత్తి హిమబిందు, లోకేంద్రనాథ్

**గుంతకల్లు, జనవరి 1 ప్రభాతవార్త**

పెనుగొండ గ్రామాన్ని వాసవి పెనుగొండ గ్రామంగా పేరు మార్చడంపై డాక్టర్ సెల్ అధ్యక్షురాలు పత్తి హిమబిందు, రామస్వామి దేవాలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ లోకేంద్రనాథ్ గురువారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి పుట్టిల్లు అయిన గ్రామం పేరు మార్చి ప్రభుత్వ ఉత్తర్వులు విడుదల చేయడం అభినందనీయమన్నారు. అలాగే అమ్మవారి ఆత్మార్పణ దినాన్ని ప్రభుత్వ కార్యక్రమంగా ప్రకటించారని గుర్తు చేశారు. రాష్ట్ర ఆవిర్భావం కోసం అసువులు బాసిన అమరజీవి పొట్టి శ్రీరాములు జ్ఞాపకార్థం అమరావతిలో 6 ఎకరాల భూమి కేటాయించి ఆయన స్మృతి వనాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా ఆయన 58 అడుగుల విగ్రహం ఏర్పాటుకు కూడా పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుణపుటి చంద్రమౌళి, జయంతి రాకేష్, లక్ష్మీనారాయణ, పత్తి సర్వేశ్వరప్రసాద్ పాల్గొన్నారు.

## టిడిపి ఆధ్వర్యంలో కోలహాలంగా వేడుకలు

**హిందూపురం టౌన్ జనవరి 1 ప్రభాతవార్త**



కేక్ కట్ చేస్తున్న దృశ్యం

స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో తెలుగుదేశం పార్టీ నాయకులు నూతన సంవత్సర వేడుకలు కోలహాలంగా జరుపుకున్నారు. మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్, ఎమ్మెల్యే పిఏ బాలాజీ నేతృత్వంలో ఏర్పాటు చేసిన భారీ కేకును కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వర్థ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, కౌన్సిలర్ రాఘవేంద్ర తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే సీసీ వెంకటరాముడు నివాసంలో కొత్త సంవత్సర వేడుకలు నిర్వహించారు టిడిపి సీనియర్ నాయకులు మంగేష్ పాల్గొన్నారు.

## వైసీపీ కార్యాలయంలో న్యూ ఇయర్ వేడుకలు

**హిందూపురం జనవరి 1 ప్రభాతవార్త**



వేణురెడ్డికి పుస్తకాలు అందిస్తున్న దృశ్యం

వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ దీపిక కార్యాలయంలో కొత్త సంవత్సర వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి ఆ పార్టీ ముఖ్య నేత గుడంపల్లి వేణు రెడ్డికి ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు. పూల బొకేలు, హారాలు కాకుండా పుస్తకాలను పెన్నులను అందించి శుభాకాంక్షలు తెలిపారు. వీటన్నింటినీ పేద విద్యార్థులకు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ విపక్ష నేత ఆసిఫ్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కవితా రెడ్డి, లేపాక్షి, చిలమత్తూరు, హిందూపురం మండలాలకు చెందిన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇన్‌చార్జ్ ఎంపిడిఒగా శ్రీనివాసులు బాధ్యతలు స్వీకరణ

**లేపాక్షి, జనవరి 1 ప్రభాతవార్త**



బాధ్యతలు చేపట్టిన ఇన్‌చార్జ్ ఎంపిడిఒ శ్రీనివాసులు

లేపాక్షి మండల ఇన్‌చార్జ్ ఎంపిడిఒగా గ్రామ సచివాలయ డిప్యూటీ ఎంపిడిఒ శ్రీనివాసులు గురువారం బాధ్యతలు స్వీకరించారు. మండల పరిషత్ కార్యాలయంలో శ్రీనివాసులు ఇన్‌చార్జ్ ఎంపిడిఒగా బాధ్యతల స్వీకరించిన సందర్భంగా డిప్యూటి ఎంపిడిఒ నాగరాజు, కార్యాలయ సిబ్బంది శ్రీనివాసులును ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అభివృద్ధి పనులను చేపట్టేందుకు తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. మండల నాయకులు, అధికారులు, కార్యదర్శులు, ప్రజలతో మమేకమై మండల అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన లేపాక్షి ఆలయం

**లేపాక్షి, జనవరి 1 ప్రభాతవార్త**



స్వామివారి దర్శనానికి వెళుతున్న భక్తులు

నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకొని గురువారం లేపాక్షి శ్రీవీరభద్రస్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఆంధ్ర, కర్ణాటక ప్రాంతాల నుండి వందలాది వాహనాల్లో వేలాదిమంది పర్యాటకులు, భక్తులు తరలిరావడంతో లేపాక్షి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. వీరభద్రస్వామి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కరణం రామానందన్ భక్తుల రద్దీకి తగినట్టుగా స్వామివారి దర్శనానికి తగిన ఏర్పాట్లను చేశారు. దీంతో భక్తులు స్వామివార్లను ఎలాంటి ఇబ్బందులు లేకుండా దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో రామానందన్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## మేనేజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్‌కు వెల్లువెత్తిన అభిమాన గణం

**పుట్టపర్తి రూరల్ జనవరి 1 ప్రభాతవార్త:**



ఆర్జే రత్నాకర్ ను గజమాలతో సత్కరిస్తున్న అభిమానులు



నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న డి.ఎస్.పి

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ ఆర్జే రత్నాకర్ కు అభిమానులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ ప్రముఖులు తో పాటు జిల్లా అధికారులు, కూటమి ప్రభుత్వంకు చెందిన రాజకీయ ప్రముఖులు, పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పూలమాలలు, పుష్పగుచ్చాలు, పట్టు శాలువాల, గజమాలతో ఘనంగా సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆర్జే రత్నాకర్ వారితో ముచ్చటిస్తూ భగవాన్ సత్యసాయి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి విజయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్, టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, పట్టణ కన్వీనర్ రామాంజనేయులు, బిల్డర్ రఫీ, ఊరు వాకిలి సురేష్ నాయుడు, మాజీ డిసిసి అధ్యక్షుడు కోటాసత్యం, ఆర్టీసీ యూనియన్ నాయకులు షబ్బీర్ , సేవా సంస్థల రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణరావు, బ్రహ్మకుమారిస్ లతోపాటు పలువురు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## కోడి పందేల శిబిరాలపై పోలీసులు దాడులు



దాడుల్లో పట్టుబడిన నిర్వాహకులను, వాహనాలను చూపుతున్న పోలీసులు

**రొళ్ల జనవరి 1 ప్రభాతవార్త:**

సంక్రాంతి పండుగ నేపథ్యంలో కోడి పందేల శిబిరాలపై పోలీసులు నిఘా పెట్టారు. గురువారం మండలంలోని గిరి నాయకన పాళ్యం గ్రామ శివారులో కోడి పందెం జరుగుతున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు దాడి చేశారు. దాడిలో ఇద్దరు పందెం నిర్వాహకులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద రూ.520 నగదు, నాలుగు ద్విచక్ర వాహనాలు, మూడు పందెం కోడిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ గౌతమి తెలిపారు. మండలంలో అసాంఘిక కార్యకల్పాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించబోమని ఎస్సై హెచ్చరించారు.

## అంజన్నను దర్శించుకున్న మంత్రి పయ్యావుల కేశవ్

**గుంతకల్లు, జనవరి 1 ప్రభాతవార్త**



స్వామివారిని దర్శించుకుంటున్న మంత్రి పయ్యావుల కేశవ్, కుటుంబ సభ్యులు

మండల పరిధిలోని కసాపురం శ్రీనెట్టికంటి ఆంజనేయస్వామిని రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి పయ్యావుల కేశవ్ గురువారం కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో మేడేపల్లి విజయరాజు, అనువంశిక ధర్మకర్త సుగుణమ్మ, వేదపండితులు, అర్చకులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి శేష వస్త్రము, చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు.

## మంత్రి సవితమ్మ క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన జిల్లాలోని అధికారులు టిడిపి నాయకులు కార్యకర్తలు**

**పెనుకొండ జనవరి1( ప్రభాతవార్త)**



మంత్రి సవితకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీ సత్య సాయి జిల్లాలోని అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున మంత్రి క్యాంపు కార్యాలయానికి వచ్చి మంత్రి సవితమ్మకు పుష్పగుచ్ఛములు, విద్యార్థులకు అవసరమైన పుస్తకములు,శాలువాలతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ నియోజకవర్గంలోని తాసిల్దార్ లు, ఎంపీడీవోలు, వివిధ శాఖల అధికారులు, ఐదు మండలాల టిడిపి నాయకులు, కార్యకర్తలు మంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సగర ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటరమణ, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కేశవయ్య, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ డివి ఆంజనేయులు, పెనుకొండ తహసిల్దార్ స్వాతి, ఎంపీడీవో నరేష్ కృష్ణ, వివిధ శాఖల అధికారులు, ఐదు మండలాల టిడిపికన్వీనర్లు, టిడిపి పట్టణ అధ్యక్షులు శ్రీరాములు,టిడిపి పట్టణ మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, బిజెపినాయకులు రామకృష్ణ,జనసేన నాయకురాలు శ్రీదేవి, టిడిపి నాయకులు సోమందేపల్లి నీరుగంటి చంద్రశేఖర్, బాబుల్ రెడ్డి, త్రివేంద్ర, కురుబవాండ్లపల్లి సోమశేఖర్, సూర్యనారాయణ, వాసుదేవ రెడ్డి, కురుబవాండ్లపల్లి మాజీ సర్పంచ్ పెద్దన్న, చిన్న పోతున్న, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు. నూతన సంవత్సర వేడుకలకు హాజరైన అందరికీ మంత్రి సవిత స్వయంగా భోజనాలు వడ్డించారు.

## పరిటాల సునీత మరిదికి (చెల్లెలు భర్త) కన్నీటి వీడ్కోలు

**- అమెరికాలో గుండెపోటుతో మృతి చెందిన గుంటూరు రామాంజనేయులు - గురువారం ఉదయం బెంగళూరుకు పార్థివదేవం, అక్కడే అంత్యక్రియలు**

**రామగిరి, జనవరి 1 ప్రభాతవార్త**



నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత



మృతి చెందిన గుంటూరు రామాంజనేయులు


రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మరిది (చెల్లెలు భర్త) గుంటూరు రామాంజనేయులుకి కన్నీటి వీడ్కోలు పలికారు. ఆత్మకూరు మండలం, పి.సిద్ధరాంపురం గ్రామానికి చెందిన గుంటూరు రామాంజనేయులు గత నెల 24వ తేదిన అమెరికాలో గుండెపోటుతో మరణించారు. పరిటాల సునీత చెల్లెలు లక్ష్మీ భర్త అయిన రామాంజనేయులు దంపతులు బెంగళూరులో స్థిరపడ్డారు. వారి పెద్ద కుమారుడు మంజునాథ్‌కు ఇటీవల కుమారుడు జన్మించగా గతనెల 13వతేదీన రామాంజనేయులు దంపతులు అమెరికా వెళ్లారు. కుటుంబ సభ్యులంతా సంతోషంగా గడుపుతున్న సమయంలో.. రామాంజనేయులు 24వ తేదీ హఠాత్తుగా గుండెపోటుతో మరణించారు. అమెరికా నుంచి రామాంజినేయులు పార్థివదేహం గురువారం తెల్లవారుజామున బెంగళూరులోని కెంపాపుర లోని రాయల్ ఎన్ క్లేవ్ లే అవుట్ లో ఉన్న ఆయన నివాసానికి చేరుకుంది. అక్కడ ఎమ్మెల్యే పరిటాల సునీతతో పాటు ధర్మవరం తెదేపా ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ నివాళులర్పించారు. రామాంజనేయులుతో ఉన్న అనుబంధాన్ని వారు గుర్తు చేసుకున్నారు. వీరితో పాటు పరిటాల, ధర్మవరపు, గుంటూరు వారి కుటుంబ సభ్యులతో పాటు బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు తరలివచ్చి ఆయనకు నివాళులర్పించారు. అనంతరం మధ్యాహ్నం 12గంటలకు హెబ్బాల్ సమీపంలోని ఎస్టీమ్ మాల్ ప్రక్కన ఉన్న హిందూ స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు.

## కొత్త సంవత్సర వేడుకల్లో జనసేన

**హిందూపురం జనవరి 1 ప్రభాతవార్త**



ఉమేష్ కు పుష్పగుచ్ఛ మందిస్తున్న చక్రి



డి.ఎస్.పి కి శుభాకాంక్షలు చెబుతున్న దృశ్యం

2026 నూతన సంవత్సరం ప్రారంభం సందర్భంగా గురువారం జనసేన పార్టీ నాయకులు వేడుకలు జరుపుకున్నారు. ఆ పార్టీ హిందూపురం మండల అధ్యక్షులు చక్రవర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఉమేష్ ను కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా హిందూపురం డి.ఎస్.పి మహేష్ ను కలిసి విషెస్ తెలిపారు.

## జిల్లా ఎస్పీ జగదీష్ చేతుల మీదుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

అనంతపురం న్యూటౌన్, జనవరి 1 ప్రభాతవార్త

నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా అనంతపురం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా క్యాలెండర్, సిటీ, శింగనమల తాలూకా క్యాలెండర్‌ను జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు గోపికృష్ణ, కార్యదర్శి రామునాయక్ ఆధ్వర్యంలో గురువారం ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం రూపొందించిన 2026 నూతన సంవత్సర టేబుల్ క్యాలెండర్‌ను ఎస్పీ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ జగదీష్ గారు మాట్లాడుతూ:. ఉద్యోగులందరూ నూతన ఉత్సాహంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, ప్రభుత్వం మరియు ప్రజల మధ్య వారధిగా ఉంటూ జిల్లా అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఉద్యోగుల సంఘం కార్యకలాపాలు విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు గోపికృష్ణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు రాష్ట్ర కార్యదర్శి హనుమంతు, సిటీ అధ్యక్షులు రఫీ, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ వేణు గోపాల్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ నాగరాజు, మోలా సాహెబ్, సుధాకర్ ఈశ్వరయ్య, తిమ్మరాజు, భగీరథ, వరప్రసాద్, శివశంకర్, మహేష్ నాయక్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ వైయస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ 2026 కాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, జనవరి 1 ప్రభాతవార్త

నూతన సంవత్సరం జిల్లా విద్యాశాఖాధికారి యం. ప్రసాద్ బాబు, డిప్యూటీ డిఇఒ మల్లారెడ్డితో ఆంధ్రప్రదేశ్ వైయస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కె.ఓబులపతి, రాష్ట్ర ఉపా ధ్యక్షులు ఆదినారాయణ స్వామి, అల్తాఫ్ ఉస్సేన్, అనంతపురం జిల్లా అధ్యక్షుడు కె.వీరాంజ నేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి త్యాగరాజు నాయక్ తదితరులు కలిసి ఆంధ్రప్రదేశ్ వైయస్ ఆర్ టీచర్స్ ఫెడరేష–2026 కాలెండర్ ఆవిష్కరణ చేశారు. అనంతరం అందరికీ 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## చెరువు కట్టపై ముళ్ళపొదలు తొలగింపు


చెరువు కట్ట పై ముళ్ళపొదలను జెసిబితో తొలగిస్తున్న దృశ్యం

బుక్కరాయసముద్రం జనవరి 1 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని చిక్కవడియారు చెరువు కట్టపై గురువారం రోడ్డుకు ఇరువైపుల ముళ్ళ పొదలు పెరగడంతో వాహన దారులకు ఇబ్బంది కరంగా ఉండేది ఎదురూగ వస్తున్న వాహనాలు వేగంగరావడంతో రోడ్డు పై ఎటుపోవాలో తెలియక తరచు రోడ్డు ప్రమాదాలు జరుగుచుండేటివి వాటిని గుర్తించిన బుక్కరాయసముద్రం పంచాయితీ సర్పంచు పార్వతి వాటిని తొలగించాలని ఆదేశాలు జారీచేయ డంతో ఈ మేరకు కార్యదర్శి టి. పెద్దశ్రీనివాసులు రోడ్డుకు ఇరువైపుల చెరువు కట్టపైన గోశాల వద్ద నుండి పాతూరు క్రాస్ వరకు జెసిబి తో ముళ్ళ పొదలను తొలగించారు. ముళ్ళ పొదలు తొలగి పోవడంతో వాహన దారులు బాటసారులు హర్షం వ్యక్తంచేస్తు పలువురు అభినందనలు తెలిపారు.

## ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు

**- ఎస్కేయూ సీనియర్ రిటైర్డ్ ప్రొఫెసర్‌తో రీసెర్చ్ స్కాలర్స్, ప్రొఫెసర్లు**


: న్యూ యర్ వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యాలు

అనంతపురం, జనవరి 1 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం నగరంలో నూతన సంవత్సర వేడుకలు గురువారం ఎటు చూసినా ఘనంగా జరిగాయి. కార్యాలయంతో పాటు ఇళ్ల వద్ద కూడా న్యూ ఇయర్ వేడుకలు సంతోషంతో జరుపుకున్నారు. ఇందులో భాగంగా ఎస్కే యూనివర్సిటీ సీనియర్ రిటైర్డ్ ప్రొఫెసర్ ఆర్ రామకృష్ణారెడ్డి ను రీసెర్చ్ స్కాలర్స్, ప్రొఫెసర్స్, విద్యార్థులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చదువుకునే రోజుల్లో పాత జ్ఞాపకాలను స్కానర్స్ ఆనందంతో రామకృష్ణారెడ్డికి తెలియజేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నూతన సంవత్సరపు ఆనందపు వేడుకలను పంచుకున్నారు.

## బిసి రమేష్‌గౌడ్ నివాసంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు


బిసి రమేష్‌గౌడ్‌ను గజమాలతో సన్మానిస్తున్న అభిమానులు

అనంతపురం సిటీ, జనవరి 1 ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, బిసి సెల్ వర్కింగ్‌ప్రెసిడెంట్ బిసి రమేష్‌గౌడ్ నివాసంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వైసీపీ నేతలు పలు కుల సంఘాల నాయకులు ఆయన అభిమానులు పెద్ద ఎత్తున తరలి వచ్చి బిసి రమేష్‌గౌడ్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. భారీ గజమాలతో బొకేలతో పూలమొక్కలతో శాలువాలతో ఆయనను సత్కరించారు. నూతన సంవత్సరం అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు. తనపై అభిమానం చూపుతున్న అందరికీ అన్ని వేళలా అండగా ఉంటానని ఆయన పేర్కొన్నారు.

## జడ్పీ చైర్మన్‌కు శుభాకాంక్షల వెల్లువ

అనంతపురం సిటీ, జనవరి 1 ప్రభాతవార్త

జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మకు నూతన సంవత్సర శుభాకాంక్షల వెల్లువను పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తెలియజేశారు. జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ, క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర వేడకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి అనంతపురం జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలు తరలివచ్చి జడ్పీ చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. జడ్పీ సిఇఓ శివ శంకర్, డిప్యూటీ సీఈఓ వెంకట సుబ్బయ్య, కార్యాలయ ఏఓలు, కార్యాల య సిబ్బందితో కలిసి జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ కేక్ కట్ చేశారు.


YSR కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామి రెడ్డి కి తన నివాసం లో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ చేసిన. వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, డాక్యుమెంట్ రైటర్ కరణం హరినాథ్ బాబు (హరి స్వామి)

## గురువుతో దెబ్బలు కొట్టించుకున్న మాజీ మంత్రి రఘువీరారెడ్డి

### పాఠాలు చెప్పిన గురువుకు కాళ్ళు కడిగారు


గురువుతో దెబ్బలు కొట్టించుకుంటున్న మాజీ మంత్రి రఘువీరారెడ్డి


గురువు కాళ్లు కడుగుతున్న మాజీ మంత్రి రఘువీరారెడ్డి


గురువును సన్మానిస్తున్న మాజీ మంత్రి రఘువీరారెడ్డి

అనంతపురం, జనవరి 1, (ప్రభాతవార్త బ్యూరో)

శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర మండలం నీలకం ఠాపురం గ్రామం సిడబ్ల్యుసి సభ్యుడు, మాజీ మంత్రి నీలకంఠాపురం రఘువీరారెడ్డి స్వగ్రామం. నూతన సంవత్సర వేడుకలు వేడుకల్లో భాగంగా తమకు పదవ తరగతిలో పాఠాలు చెప్పిన గురువు హనుమంతరాయప్పకు మాజీ మంత్రి రఘువీరా౦డ్డి, ఇతర మిత్ర బృందం కాళ్లు కడిగి నమస్కారం చేసుకున్నారు. ఘనంగా గురువు హనుమం తరాయప్ప దంపతులను సత్కరించారు. అదే సమయంలో తాము చదువు కున్న సమయంలో టీచర్ దెబ్బలను గుర్తు చేసుకుంటూ గురువు హనుమం తరాయప్పతో బెత్తంతో మాజీమంత్రి రఘువీరారెడ్డి, ఇతర మిత్రులు కొట్టించుకున్న సంఘటన ఆసక్తికరంగా మారింది. నూతన సంవత్సరం సందర్భంగా జరిగిన ఈ సంఘటనను గ్రామస్తులు ఆనందంతో ఆస్వాదించారు.

## అభివృద్ధి పనులతో నూతన సంవత్సరానికి స్వాగతం

### శ్రీనగర్ కాలనీలో రూ.కోటి రూపాయలతో సీసీ రోడ్డుకు ఎమ్మెల్యే దగ్గుపాటి భూమి పూజ


రోడ్డు నిర్మాణానికి భూమిపై చేస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి, అధికారులు

అనంతపురం జనవరి 1 ప్రభాతవార్త

అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అభివృద్ధి పనులతో నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. శ్రీనగర్ కాలనీలో ఎప్పటి నుంచో పెండింగ్ లో ఉన్న సిసి రోడ్డుకు భూమి పూజ చేశారు. కోటి రూపాయలతో ఈ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో శ్రీనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు వైకుంఠం జయచంద్రా చౌదరితో పాటు శ్రీనగర్ కాలనీ వాసులు, టిడిపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. భూమి పూజ చేసిన అనంతరం శ్రీనగర్ కాలనీవాసులు ఎమ్మెల్యే దగ్గుపాటికి శుభాకాంక్షలుతో పాటు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనంతపురం అర్బన్ నియోజకవర్గ ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. గత ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో ఎక్కడా అభివృద్ధి జరగలేదని వ్యవస్థలన్నీ నిర్వీర్యం చేశారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వచ్చిన ఏడాదిన్నరలోని వ్యవస్థల్ని గాడిలో పెట్టి.. అభివృద్ధిని పట్టాలెక్కించారన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో కూడా గత ఐదేళ్లలో ఒక్క రోడ్డు కూడా వేయలేదని విమర్శలు చేశారు. గత 18 నెలలు కాలంలో అనేక చోట్ల రోడ్లు డ్రైనేజీల నిర్మాణం చేపట్టామన్నారు. నగరానికి జూబ్లీహిల్స్ లాంటి ప్రాంతంగా ఉన్న శ్రీనగర్ కాలనీలో నాలుగు కోట్లతో 80 ఫీట్ రోడ్డు నిర్మించామన్నారు. అలాగే సీసీ రోడ్డుకు కూడా కోటి రూపాయలతో భూమి పూజ చేశామన్నారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న పనులను కూడా పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. 2026లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలస్వామి, అనంత౦పురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, పరమేశ్వర్, కడియాల కొండ౦న్న, టిడిపి నాయకులు సుధా కర్ యాదవ్, రాజారావు, చేప ల హరి, మోహన్ కుమార్, గోపాల్ గౌడ్, భక్తవస్తలం నాయుడు, బోయపాటి బాల ప్ప, సింగవరం రవి, గోళ్ళ సుధాకర్ నాయుడు, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎపియుఎస్ అనంతపురం జిల్లా నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

అనంతపురం న్యూటౌన్, జనవరి 1 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఎపికుఎస్) అనంతపురం జిల్లా శాఖ నూతన సంవత్సర డైరీ, క్యాలెండరు, స్టిక్కర్ క్యాలెండరు అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ ప్రసాద్ బాబు, జిల్లా ఉప విద్యాశాఖ అధికారి మల్లారెడ్డి, డీసీఈబీ సెక్రటరీ గంధం శ్రీనివాసులు, ఎపిఓ మంజునాథ్ ఆధ్వర్యంలో డిఇఓ కార్యాలయంలో గురువారం ఆవిష్కరించారు. డిఇఓ మాట్లాడుతూ.. సమాజ నిర్మాతలైన గురువులకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేశారు. ఆపస్ జిల్లా వాల్ క్యాలెండర్ దాతలు మహావీర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ ఎం.చంద్రశేఖర్, శ్రీనివాస్ బుక్ స్టాల్ అధినేత లోకనాథ్ రెడ్డి, చల్లా హెల్త్ కేర్ అధినేత చల్లా రాజశేఖం, సహకారంతో తయారైన జిల్లా స్టికర్ కేలండర్‌లను ఉప విద్యాశాఖ అధికారి మల్లారెడ్డి, డిసిఈబి సెక్రెటరీ గంధం శ్రీనివాసులు, ఏపీఓ మంజు నాథ ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మం లో ఆపస్ జిల్లా అధ్యక్షురాలు కళ్యాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రిస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు ఎం.హర్షవర్ధన్, వై.రామన్న, జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎస్.ఆది శేషయ్య, ఎస్. వెంకటేశులు, పీజీ. రమేష్, దాసరి వరదరాజులు, చిక్కిరప్ప, జిల్లా కార్యవర్గ సభ్యులు బి.మ లో బన్న, గోపాలప్ప, ప్రభాకర్, మోక్షిత్ మిత్రులు పెద్ద ఎత్తున పాల్గొని ఎపియుఎస్– 2026 డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించారు.

## మైనార్టీల సాధికారతకు కృషి

**- ఎంపి అంబికా లక్ష్మినారాయణ**


ఎంపీ లక్ష్మినారాయణ నూతన సంవ త్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

అనంతపురం, జనవరి 1 ప్రభాతవార్త బ్యూరో

ఎస్సీ ఎస్టీ, బీసీ ఆయా వర్గాలతో పాటు ముస్లిం సమాజాభివృద్ధికి ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం మైనార్టీల సాధికారత కు ఎంతగానో కృషి చేస్తున్నట్లు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మినారా యణ తెలిపారు. గురువారం ఆల్ మైనార్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆల్ మేవా ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సరం టేబుల్ క్యాలెండర్ ను ఎమ్మె ల్యే, ఎంపీ వేరువేరుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకొని ముస్లిం మైనార్టీల అభ్యు న్నతికి పాటుపడుతున్నట్లు తెలిపారు. మైనార్టీల ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్య లను ప్రభుత్వం పరిష్కరించే దిశగా తన దిశగా సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ నూర్ భాషా కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.100 కోట్లు కేటాయించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మేవా అధ్యక్షులు షేక్ షా వలి, సెక్రెటరీ ఫారూఖ్, నాయకులు జిలాన్, ఫక్రుద్దీన్, అన్వర్, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం జిల్లా ఎంపి అంబికా లక్ష్మినారాయణ ద్వారా ఎస్టియు డైరీ ఆవిష్కరణ

అనంతపురం న్యూటౌన్, జనవరి 1 ప్రభాతవార్త

అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మినారాయణచే ఎస్టియు డైరీ, క్యాలెండర్ ఆవిష్కరింపజేసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో.. ఉపాధ్యాయ సమస్యలైన ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు, ఉపాధ్యాయులను బోధనేతర కార్యక్రమాలను మినహాయించి, బోధనకే పరిమితం చేయాలని, మనబడి మన భవిష్యత్ కార్యక్రమంలో పాఠశాలలో నిలిచిపోయిన మౌలిక వసతులను పూర్తి చేయాలని, 12వ పిఆర్‌సిపై తగు నిర్ణయం తీసుకోవాలని, పెండింగ్‌లో వున్న 3బకాయిలతో పాటు, గతంలో డిఎ బకాయిలు చెల్లించాలని, ఈ సమస్యలను ముఖ్యమంత్రి నారాచంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు జిల్లా అధ్యక్షులు వి.రమణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, రాష్ట్ర నాయకులు సూర్యుడు, కృష్ణమూర్తి, రాజశేఖర్, ఫణిభూషణ్, జిల్లా నగర నాయకులు మురళీ కృష్ణ, సురేష్ కుమార్, యుగంధర్, అశ్వర్థరెడ్డి, శ్రీనివాసులు, రామకృష్ణ, నాగేంద్ర, గోపాల్, చంద్రశేఖర్, నరసింహులు, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## వెన్నపూసకి నూతన సంవత్సర శుభాకాంక్షల వెల్లువ

**- పెద్ద ఎత్తున అభిమానులు,వైస్సార్సీపీ నాయకుల మధ్య కేక్ కట్ - అందరికి పేరు పేరున శుభాకాంక్షలు తెలియజేసిన వెన్నపూస**


వెన్నపూస రవీంద్రారెడ్డి ఇంటి వద్ద నూతన సంవత్సర వేడుకల దృశ్యాలు.

అనంతపురం, జనవరి 1 ప్రభాతవార్త బ్యూరో

వైఎస్ఆర్సీపీ పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వెన్నపూస రవీంద్రా రెడ్డి నివాసంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, ఉద్యోగస్తులు,మాజీ ప్రభుత్వ ఉద్యోగులు తదితరులు పెద్దఎత్తున తరలివచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. పార్టీ నాయకులు కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి అందరికి శుభాకాంక్షలు తెలిపి ఈ ఆంగ్ల సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని అయన ఆకాంక్షిస్తు శుభాకాంక్షలు తెలియజేసారు.

## నూతన సంవత్సర వేడుకల్లో అర్ధరాత్రి నుండి కేరింతలు కొట్టిన యువత - కిటకిటలాడిని బేకరీస్


విద్యార్థినీ విద్యార్థుల మధ్య కేక్ కట్ చేస్తున్న సంతోష్‌రెడ్డి.

పామిడి, జనవరి 01 ప్రభాతవార్త


2025కు టాటా చెబుతూ 2026కు స్వాగతం పలుకుతూ అర్ధరాత్రి నుండే యువత రోడ్లపైకి చేరుకుని కేరింతలు కొడుతూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకోవటంతో గురువారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. బేకరీస్ ముంగిటకు యువత పెద్దఎత్తున చేరుకో వటంతో ఆయాప్రాంతాలు కిటకిటలాడాయి. యువత నూతనోత్సాహంతో నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కేక్‌లను కట్ చేసి చేసుకున్న సంబరాలు అంబరాన్ని అంటాయి. పలు చర్చిల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహించి క్రీస్తును కలిగి ఉండటం నూతన సృష్టి అని క్రైస్తవులకు ఫాస్టర్లు హితబోధ చేశారు. నూతన సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలని అధికారులు, రాజకీయ, కుల, ప్రజాసంఘాల నాయకులు ఆకాంక్షిస్తూ ఒకరికొకరు శుభాకాంక్షలను తెలుకున్నారు. శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో సీఈఓ సంతోష్‌రెడ్డి, డైరెక్టర్ రమణారెడ్డిలు ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థుల మధ్య కేక్‌ను కట్ చేశారు. దేశానికి సేవలు అందించిన మహోన్నతులను స్మరించుకుంటూ వారి ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుతూ సమాజాభివృద్ధికి పాటుపడాల్సిన అవసరం ఎంతైనావుందన్నారు.

## గాండ్ల కులస్తులు విద్యాపరంగా ఎదగాలి సిఐడి సిఐ శివ ప్రసాద్

అనంతపురము కల్చరల్,, జనవరి 1, (ప్రభాతవార్త)

గాండ్ల కుల సామాజిక వర్గీయుల పిల్లలు విద్యాపరంగా ఎదగాలని, అందుకు తల్లిదండ్రుల ప్రోత్సా హంతో పాటు ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లు తగిన సహాయ సహకారా లు అందించాలని ముఖ్య అతిథి సిఐడి విభాగం (కర్నూల్) సీఐ శివ ప్రసాద్ ఆకాంక్షించారు. అఖిల గాండ్ల తెలికుల ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సంక్షేమ సంఘం (ఏ జి టి యు పి ఎస్ ఎస్) సంక్షేమ సంఘం 2026 నూతన ఆంగ్ల సంవత్సరం క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించి ప్రసంగించారు. గురువారం సాయంత్రం అనంత పురంలోని ఉపాధ్యాయ భవన్లో నిర్వహించిన నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ఏ జి టి యు పి ఎస్ ఎస్ జిల్లా అధ్య క్షులు చిగిచెర్ల నాగరాజు అధ్యక్షత వహించారు.. ఏ జి టి యు పి ఎస్ ఎస్, సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంయుక్తంగా గాండ్లకుల సంక్షేమానికి అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏ జి టి యు పి ఎస్ ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరవలి రమేష్, కోశాధికారి ఎస్ సూర్యనారాయణ, విద్యుత్ శాఖ డి ఈ బచ్చు రమణమూర్తి, గాండ్ల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి వెంకటరాముడు, కోశాధికారి లక్ష్మీనారాయణ, రాష్ట్ర ప్రచార కార్యదర్శి గంగాధర్, జిల్లా మహిళా విభాగం నాయకురాలు లలితమ్మ, ప్రభుత్వ సరోజన ఆస్పత్రి రిటైర్డ్ ఆర్ఎంవో డాక్టర్ వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు రెడ్డయ్య, రిటైర్డ్ ప్రిన్సిపల్ నాగభూషణ, ఏ జి టి యు పి ఎస్ ఎస్ మహిళ విభాగం రాష్ట్ర కార్యదర్శి కె.విజయలక్ష్మి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు జీ.నరసింహుడు, మాజీ ప్రధాన కార్యదర్శి గవ్వల రమేష్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి కేపీ కుమార్, లెక్చరర్ రవికుమార్, ఏ జి టి యు పి ఎస్ ఎస్ కార్యవర్గ సభ్యులు, గాండ్ల సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## అనంతకు నూతన సంవత్సర శుభాకాంక్షల వెల్లువ


అనంతను సన్మానిస్తున్న నార్పల మండల వైకాపా నాయకులు

అనంతపురం సిటీ, జనవరి 1 ప్రభాతవార్త

వైసీపీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షల వెల్లువెత్తింది. అనంత వెంకటరామిరెడ్డి నివాసంలో గురువారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్ సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున అనంతకు శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా పలువురు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నేతలు, ప్రముఖులు సైతం పెద్ద ఎత్తున తరలి వచ్చి అనంత వెంకట రామిరెడ్డికి బొకేలను, పూల మొక్కలను అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొత్త ఏడా దిలో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజలతో అనంత వెంకటరామిరెడ్డి నివాసం కిక్కిరిసి పోయింది.

## క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్ ను ఆవిష్కరిస్తున్న బలిజ సంఘం నాయకులు

అనంతపురం వైద్యం, జనవరి 1 ప్రభాతవార్త

రాయలసీమ బలిజ మహా సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆ సంఘం అధ్యక్షుడు తోండపునాటి శంకరయ్య ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. బుధవారం అనంతపురం నగరంలోని శ్రీని వాస్ నగర్ లో ఉన్న బాలా జీ ప్రార్థన మందిరం ఆవరణలో బలిజ సంఘం నాయకులతో కలిసి క్యాలెండర్ ను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ అనంతపురం ఉమ్మడి జిల్లాలో వాణిజ్య, వ్యాపార కార్యకలాపాలు నిర్వహించే బలిజలు ఈ క్యాలెండర్ లో తమ వాణిజ్య ప్రకటనలను పొందుపరిచారని సంఘం ఆధ్వర్యంలో రూపొం దించిన క్యాలెండర్ వారి వ్యాపార కార్యకలా పాలు విస్తృతం అవ్వడానికి దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ బలిజ మహా సంఘం గౌరవ అధ్యక్షులు అధ్యక్షులు బళ్లారి వెంకటరాముడు, సంఘం ప్రధాన కార్యదర్శి విజయభాస్కర్ కోశాధికారి కోనేటి సాయిప్రసాద్ ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## మార్కెట్ అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేయాలి

అనంతపురం వైద్యం జనవరి 1 ప్రభాతవార్తఅనంతపురం మార్కెట్ యార్డ్ అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేయాలని అనంతపురం మార్కెట్ యార్డ్ కమిటీలో నియమించబడిన నూతన డైరెక్టర్ అవుకు విజయకుమార్ కు అహుడ చైర్మన్ టిసి వరుణ్ సూచించారు. బుధవారం అనంతపురం నగరంలోని జనసేన పార్టీ కార్యాలయంలో నూతన డైరెక్టర్‌ను ఈ సందర్భంగా సన్మానించారు అనంతరం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ విజయ్ మాట్లాడుతూ పార్టీ తనపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానని హామీ ఇచ్చారు.. రాబోయే కాలంలో రైతులకు మార్కెట్ యార్డ్ ద్వారా మెరుగైన సేవలు అందేలా చూస్తానని, రైతు పక్షపాతిగా యార్డ్ అభివృద్ధికి శక్తివం చన లేకుండా కృషి చేస్తానని అన్నారు. అలాగే జిల్లాలో జనసేన పార్టీ బలోపేతానికి కార్యకర్తలతో కలిసి ముందుకు సాగుతానని ఆయన పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రీన్ వ్యాలీ గార్మెంట్ పరిశ్రమలో నూతన సంవత్సర వేడుకలు

**- అంబరాన్నంటిన సంబరాలు**


నూతన సంవత్సరపు వేడుకల్లో పాల్గొన్న పెరుమాళ్ళ జీవానంద రెడ్డి, గ్రీన్ వ్యాలీ గార్మెంట్ పరిశ్రమ ఉద్యోగులు

అనంతపురం, జనవరి 1 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లా గుంతకల్ నియోజకవర్గం పామిడి మండలం గజరా ంపల్లి గ్రామంలో మహిళల అభివృద్ధి కోసం మహిళలకు చేయూత నందిం చాలని ఏర్పాటు చేసిన వ్యాలీ గ్రీన్ గార్మెంట్ పరిశ్రమ రెండవ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గురువారం వ్యాలీ గ్రీన్ గార్మెంట్ అధినేత్రి పెరుమాళ్ళ మమతారెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ పిజెఆర్ సోషల్ సర్వీసెస్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు పెరుమాళ్ళ జీవానంద రెడ్డి, పెరుమల మహానంద రెడ్డి, ముఖ్య అతిథులుగా విచ్చేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం పెరుమాళ్ళ జీవానంద రెడ్డి మాట్లాడుతూ.. మహిళలకు ఉపాధి కల్పించాలని దృఢ సంకల్పంతో వ్యాలీ గ్రీన్ పరిశ్రమను నిర్మించామన్నారు. ఎన్నో పరిశ్రమలలో మూత పడడంతో ఉపాధి లేక చాలామంది ఇబ్బంది పడుతుంటే ఉపాధి కల్పించాలన్న దృఢ సంకల్పంతో ఈ పరిశ్రమని నిర్మిం చామన్నారు. 1000 మంది వరకు ఈ పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయన్నారు. ఇప్పటికే 800 మంది వ్యాలీ గ్రీన్ గార్మెంట్‌లో పనిచేసు్తన్నారన్నారు. ఇంతమందికి ఉపాధి కల్పించడం వారికి ఉచితంగా బస్సులు ఏర్పాటు చేయడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. రాబోవు రోజులలో మండలానికి ఒక పరిశ్రమ ఏర్పాటు చేస్తామన్నారు. వ్యాలీ గ్రీన్ గార్మెంట్ పరిశ్రమలో పని చేస్తున్నటువంటి వారందరూ పెరుమాళ్ళ జీవానంద రెడ్డికి ఉపాధి కల్పించినందుకు కృతజ్ఞ తలు తెలియజేస్తూ న్యూ ఇయర్ వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్ర౦మంలో వ్యాలీ గ్రీన్ గార్మెంట్ స్టాఫ్, మహిళలు డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఇంటివద్ద

**- అంగరంగ వైభవంగా నూతన సంవత్సర వేడుకలు..!**

**- రాప్తాడు నియోజకవర్గ వ్యాప్తంగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు**


మాజీ ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్న దృశ్యాలు

రాప్తాడు, జనవరి 1 ప్రభాతవార్త

రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఇంటివద్ద గురువారం నూతన సంవత్సర ప్రారంభ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఉదయం నుంచి నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల నుంచి ఎంపిపిలు, జెడ్పిటిసి సభ్యులు, ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు, అనుబంధ విభాగ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్త లు, అభిమానులు తరలివచ్చారు. తోపుదుర్తి ప్రకాష్ రెడ్డికి గజమాలలతో సత్కరించి అభిమానాన్ని చాటుకున్నారు, బొకేలు అందజేసి, పూలదండలు వేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ శ్రేణులతో ఆయన నివాసం వద్ద కిక్కిరిసింది. పెద్ద ఎత్తున భోజన వసతి కల్పించారు. వచ్చిన ప్రతి ఒక్కరినీ అప్యాయంగా పలకిరించిన ప్రకాష్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

## కలెక్టర్‌కు నూతన శుభాకాంక్షలు తెలియజేసిన రాయల్ మురళీ

అనంతపురం, జనవరి 1 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్‌ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాయల్ మురళి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కలెక్టర్‌ను ఘనంగా సన్మానించారు.

## మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి ఇంటి వద్ద న్యూ ఇయర్ వేడుకలు

అనంతపురం, జనవరి 1 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి ఇంటి వద్ద గురువారం న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా జరిగాయి. టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి నూతన శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

శింగనమల, జనవరి 1 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఈస్ట్ నర్సా పురం గ్రామంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మన శ్రీరామిరెడ్డి నివాసం వద్ద ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ నియోజకవర్గ సమన్వయ కర్త ఎం.వీరాంజినేయులు, ముచ్చు కోట శ్రీకాంత్‌రెడ్డి, ఆదినరసింహారెడ్డి, ఎల్.రాజు, ఆ పార్టీ నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, hitherto known as **T MOHAMMED FAROOQ** s/o. TADIMARRI JAFFAR VALI, residing at H.No.1-2-278, Abadpet, Hindupur, Sri Satya Sai District have changed my name and shall hereafter be known as **TADIMARRI MOHAMMED FAROOQ** for all purposes.

**CHANGE OF NAME**

I, RESHAM IMDAD (Old Name) Residing at D.No.11-386, Valisab Road, Kadiri town, Sri Satya Sai District, A.P-515591. Change of my name as RESHAM IMDAD (Old Name) to **RESHAM SHAIK IMDAD** (New Name ) Hence Forth my name being called as **RESHAM SHAIK IMDAD** for all purposes. S/o RESHAM RAFIQ.

## వార్త దినపత్రిక 2026 క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మడకశిర టౌన్ జనవరి 1 ప్రభాతవార్త

వార్త దినపత్రిక 2026 సంవత్సరానికి సంబంధించిన నూతన క్యాలెం డర్‌ను మడకశిర శాసనసభ్యులు రాజు,మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి ల చేతు ల మీదుగా గురువారం 2026 జనవరి ఒకటవ తేదీన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టిటిడి బోర్డు మెంబర్, జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి లు మాట్లాడుతూ: వార్త దినపత్రిక రూపొందించిన 2026 నూతన క్యాలెండర్ ఎంతో ఆకర్షణీయంగా, అద్భుతంగా రూపొందిందని ప్రశంసించారు. ప్రజలలో అవగాహన కల్పించడంలో, సమాజ హిత కార్యక్రమాలకు దోహదపడేలా క్యాలెండర్ ఉండటం అభినందనీయమని అన్నారు. వార్త దినపత్రిక సంస్థ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యే, రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామి లకు కృతజ్ఞతలు తెలిపారు.



వార్త దినపత్రిక క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రాజు,



వార్త దినపత్రిక క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రాజు,

## అభిమాన తరంగంలో అందరి మదిలో అనంతరాజు

### పల్లె నుండి అనంతపురం పట్టణంలోకి జడ్పిటీసిగా అనంతరాజు
### అంగరంగ వైభవోపేతంగా అనంతరాజు జన్మదిన వేడుకలు

మడకశిర జనవరి 01 ప్రభాతవార్త;

మడకశిర నియోజకవర్గం లోని రోళ్ల మండలంలోని కొత్తపాళ్యం నివాసి రోళ్ల జడ్పి టీసి బి.అనంతరాజు జన్మదిన వేడుకలు గురువారం ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా అనంతరాజు జన్మదిన వేడుకలను అత్యంత వైభవేపేతంగా గత సంవత్సరం కంటే ఈసంవత్సరం కొంత ప్రత్యేకంగా అలా ప్రతి సంవత్సరం అనంతరాజు జన్మదిన వేడుకలు మరింత ప్రత్యేకతను సంతరించుకొంటోంది. ఎందుకంటే మండల పరిధిలోని మారుమూల ప్రాంతమైన కొత్తపాళ్యం గ్రామం నుండి అనంతరాజు ప్రత్యక్ష రాజకీయాల లో ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తూ ప్రజల నీరాజనాలు అందుకొంటున్నారు. కొత్తపాళ్యం గ్రామంలోని సామాన్య కుటుంబంలో పుట్టి కష్టపడి చదువు ముగిసిన తరువాత తన ప్రతిభతో ప్రత్యక్ష రాజకీయాలలో ప్రవేశించారు. రాజకీయాలలో ప్రజాసే వలో కీలక పాత్ర పోషిస్తూ ప్రజలకు చేరువవుతూ ప్రజల అభిమానాన్ని చూరగొన్నారు. నియోజకవర్గంలో వైకాపా పార్టీ పటిష్ఠతను పెంచుతూ తనదైన శైలిలో పార్టీలో పట్టు బిగిస్తూ కార్యకర్తల్లో నూతనోత్సాహం నింపుతూ కార్యకర్తల్లో ఐకమత్యాన్ని పెంపొందించుతూ కార్యకర్తలను కార్య సాధకులుగా తీర్చి దిద్దడంలో అనంతరాజు సఫీకృతమ వుతూ వస్తున్నారు. ఇలా నిరంతరం ప్రజల కోసం పార్టీ అభివృద్ధి కోసం కష్టపడుతూ తనదైన శైలిలో దూసుకుపోతున్నారు. ఒకపక్క తాను చేపట్టిన పదవులకు వన్నెతెస్తూ మరోపక్క ప్రజలతో కలిసి పార్టీ కార్యక్రమాలను విజయ వంతం చేయడంలో ఇతనికి ఎవరూ సాటిరారు. కార్యకర్తలు ఎక్కడా అధైర్య పడకుండా పట్టు సడలకుండా వారిని కాపాడుకొంటూ వారిలో నూత నోత్తేజాన్ని నింపుతూ పార్టీ కోసం కష్టపడేవారికి న్యాయం చేసేందుకు తీవ్రం గా కృషిచేస్తున్నారు. సేవ అనే స్వభావం పునికి పుచ్చుకున్న ఆయన సేవాభావం గురించి స్థానికులకు వేరే చెప్పనక్కరలేదు. ప్రజలు అవసరాల కోసం వారికి చేయూతనందించే మంచి మనసున్న మనిషి అనంతరాజు. అనంతరాజు జన్మదినోత్సవాన్ని ఆయన అభిమానులు రోళ్ల మండలంలో నియోజకవర్గం లోని ఆయన అభిమానుల అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారంటే ప్రజల్లో ఇతనిపై ఎంతో అభిమానం ఉందో తెలుస్తుంది. ఏ కార్యక్రమం చేసిన ప్రజల కోసమే అన్నట్లుగా ఇతని తాపత్రయం. రోళ్ల మండలంలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ప్రత్యేకంగా పూజలు జరిపించి కేక్‌ను కట్ చేసి జన్మదిన వేడుకలను ఎంతో ఘనంగా పండుగలా జరుపుకొన్నారు. ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గం లోని ఆయన అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని అనంతరాజు జన్మదినోత్సవాన్ని విజయవంతం చేశారు.







2022లో... 2023లో... 2024లో అనంతరాజును గజమాలతో సత్కరిస్తున్న అభిమానులు

## ఘనంగా గోవిందరాజు జన్మదినోత్సవ వేడుకలు

మడకశిర జనవరి 01 ప్రభాతవార్త;

మడకశిర నియోజకవర్గంలోని రోళ్ల మండలం కొత్త పాళ్యం శ్రీదేవి శ్రీగోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు గోవిందరాజు జన్మదినోత్సవం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజ లను జరిపించి వేద మంత్రాలతో అర్చకులు గోవిందరాజును ఆశీర్వదించారు. బిజేపి రాష్ట్ర నాయకుడు సింగిల్ విండో డైరెక్టర్ ఎస్.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గోవిందరాజు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బిజేపి నాయకులు గోవిందరాజును శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. గోవిందరాజు జన్మదినోత్సవం మరియు నూతన సంవత్సరం కావడంతో ఆయన జన్మదినోత్సవానికి మరింత ప్రత్యేకత సంతరించుకొంది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి నరసేగౌడు, లెంకప్ప, అమరాపురం చంద్రశేఖర్, దొడ్డరంగేగౌడ్, వెంకటేష్, హనుమంతు, దేవరాజు తదితరులు పాల్గొన్నారు.



ప్రత్యేక పూజలు చేయిస్తున్న గోవిందరాజు



కేక్ కట్ చేస్తున్న గోవిందరాజు

ఇంకను పలువురు అభిమానులు భక్తు లు గోవిందరాజుకు జన్మదిన శుభాకాంక్షలతో పాటు నూతన సంవత్సర శుభాకాంక్షలను ప్రత్యేకంగా తెలియజేశారు.

## అధికారుల వేదింపులపై ఆవేదన

యాడికి(తాడిపత్రి),జనవరి 1,ప్రభాతవార్త ః

తమ జేబులు నింపితే ఒక విధంగా, లేకుంటే ప్రభుత్వానికి చాలా నష్టమంటూ జీఎస్టీని బూచిగా చూపి సంబంధిత అధికారులు తమ పబ్బం గడుపుంటున్నారని పలువురు వ్యాపారస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొన్నటి వరకు వాణిజ్య పన్నుల శాఖకు చెందిన ఓ అధికారి పేరు చెప్పి ఓ అంధుడైన సిబ్బంది తరచూ యాడికికి వస్తూ పట్టు చీరల వ్యాపారస్తులను జీఎస్టీ పేరుతో పీల్చుకుతున్నాడని ఇక్కడి వ్యాపారస్తులు వాపోతున్నారు. ఇప్పుడు మరో అధికారి కొత్తగా బదిలీపై వచ్చాడని అదే తోవలో తమను వేదిస్తున్నాడని పట్టుచీరల వ్యాపారస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ శాఖకు సంబంధించిన సిబ్బంది దాడి తాళలేక ఆరు నెలలకు ఇంత సొమ్మని వ్యాపారస్తులు ముట్టచెప్పేవారు. ఆ లెక్కన నెలకు రూ. 2.5 లక్షల చొప్పున వ్యాపారస్తులు కలసి వసూలు చేసి మూడు నెలల కిందటే ముట్టచెప్పారు.

ఆ సొమ్ము ఆ అధికారి పట్టుకు పోయారని, ఇప్పుడు కొత్తగా వచ్చిన అధికారికి మళ్లీ ఇవ్వాల్సిందేనని ఆరు నెలల నిబంధనను గాలికి వదిలేసి రుబాబు చూపుతున్నట్లు వ్యాపారస్తులు ఆరోపిస్తున్నారు. వాణిజ్య పన్నుల శాఖ అధికారులు అడిగినంత ఇవ్వకపోతే చిన్న చిన్న కారణాలను సాకుగా చూపి జీఎస్టీ పేరు తో భయపెడుతూ ఇష్టారీ తిన జరిమానాలు విధిస్తు న్నారని వారు ఆవేదన వ్య క్తం చేస్తున్నారు. వాణిజ్య పన్నుల శాఖ కార్యాల యం లో విధులు నిర్వహించే అంధులకు ఇంటికి, కార్యాల యానికి రాకపోకలు సాగించ డానికి ఆటోను వినియోగించుకునే సౌలభ్యం మాత్రమే ప్రభుత్వం కల్పిస్తుం టే.. ఇక్కడేమో ఏకంగా మామూళ్లు వసూలు చేయడానికి తమ కార్యాలయ పరిధిలోని వివిధ ప్రాంతాలకు సదరు సిబ్బంది ఎలా వస్తున్నారో సంబంధిత అధికారులకే తెలియాలి. దీనికి ఎలాగైనా ముగింపు పలకాలని కొంద రు మాస్టర్ వీవర్లు ఇటీవల ఓ కళ్యాణమండపంలో సమా వేశమై ఓ నిర్ణయానికి వచ్చి నట్లు తెలిసింది.



జీఎస్టీ పేరుతో వేదింపులపై వ్యాపారస్తుల చర్చలు

## పెమ్మక చెన్నకేశవరెడ్డి జన్మదినోత్సవం.. పామిడి ఫ్లెక్సీల మయం

### - రాబోయేది వైసీపీ ప్రభుత్వమే.. పెమ్మక చెన్నకేశవరెడ్డి ఉన్నతంగా ఎదగాలి
### - పెమ్మక చెన్నకేశరెడ్డి జన్మదినోత్సవ వేడుకల్లో వైసీపీ నాయకులు

పామిడి, జనవరి 01 ప్రభాతవార్త

వైసీపీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ, గుత్తి మార్కెట్‌యార్డ్ మాజీ ఛైర్మెన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి జన్మదినోత్సవాన్ని పురష్కరించుకుని ఆయనకు శుభాకాంక్షలను తెలియజేస్తూ మండలానికి చెందిన ఆపార్టీ నాయకులు పోటాపోటీగా ఫ్లెక్సీలను వేయటంతో పామిడి ఫ్లెక్సీల మయం అయ్యింది. వైసీపీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ పెమ్మక చెన్నకేశవరెడ్డి జన్మదినోత్సవ వేడుకలు గురువారం పట్టణంలోని ఆయన స్వగృహం, శ్రీసాయి ఫర్టిలైజర్‌షాపు వద్ద ఆపార్టీ శ్రేణులు అభిమానుల మద్య ఘనంగా జరిగాయి. భారీగా తరలి వచ్చిన పార్టీ శ్రేణులు అభిమానులు పెద్దఎత్తున బాణాసంచాను పేలుస్తూ పెమ్మక చెన్నకేశవరెడ్డిని గజమాల, పూలమాలలతో సత్కరిస్తూ కేకులను కట్ చేయిస్తూ జన్మదిన శుభాకాంక్షలను తెలియజేశారు. ఈసందర్భంగా వైసీపీ నాయకులు మాట్లడుతూ పార్టీ శ్రేణులు, ప్రజలు ఎలాంటి సమస్యలను తీసుకెళ్ళినప్పటికీ తక్షణం స్పందిస్తూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న పెమ్మక చెన్నకేశవరెడ్డి రాజకీయంగా ఉన్నత పదవులను అధిరోహించాలన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. పార్టీని మరింత బలోపేతం కార్యకర్తలకు నేనున్నానంటూ భరోసా కల్పిస్తున్న పెమ్మక చెన్నకేశవరెడ్డికి దేవుడు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని మనస్ఫూర్తిగా వేడుకుంటున్నట్లు వివరించారు. పెమ్మక చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ పార్టీ శ్రేణులు అభిమానులే మాకు కొండంత అండ అంటూ వారికి ఎళ్ళవేళలా రుణపడి ఉంటామని తెలిపారు. రాబోయేది వైసీపీ ప్రభుత్వమే అని రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్మోహ న్‌రెడ్డి, గుంతకల్లు ఎమ్మెల్యేగా వై.వెంకట్రామిరెడ్డి తిరిగి బాద్యతలు చేపడుతారని ధీమాను వ్యక్తం చేశారు. వైసీపీ కన్వీ నర్ నాగూర్ ఈశ్వర్‌రెడ్డి, వైస్ కన్వీనర్ తుల్లాబాయ్, పట్టణానికి చెందిన మహేశ్వర్‌రెడ్డి, పామిడి సూరి, పి.కొం డాపురంకు చెందిన ఖాసీం, నరశిం హ, జమ్మన్న, దేవరా జ్ ఫ్లెక్సీ లను వేసి పెమ్మక చెన్నకేశ వరెడ్డిపై తమకు న్న వీరాభిమాన్ని చాటుకున్నారు. ఈకార్యక్రమంలో అనుంపల్లి, సోంకా యలపేట సర్పంచులు నారాయణస్వామి, మూలి నాగేశ్వర్‌రెడ్డి, పార్టీ వైస్ కన్వీనర్ సల్లావుద్దీన్, నాయకులు రామచంద్ర, తలారి నరశింహ, జనార్ధన్‌రెడ్డి, ఐడియా మధుసూదన్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, మునగల రంగనాయకులు, రజాక్, ఆపార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.



జన్మదినోత్సవ కేక్‌ను కట్ చేస్తున్న పెమ్మక చెన్నకేశవరెడ్డి

## తిమ్మమ్మ మర్రికి అంతర్జాతీయ ఖ్యాతి

### - కదిరి ప్రాంతవాసులుగా మన అదృష్టం - పర్యాటక ముకుటంగా తీర్చిదిద్దుతాం
### - కదిరి చారిత్రక గీతాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కందికుంట

కదిరి, జనవరి 1 ప్రభాతవార్త

పర్యాటక చిత్రపటంలో మహా భక్తురాలు తిమ్మమ్మ నాటిన మర్రి చెట్టుకు అద్భుతమైన చరిత్ర ఉందని, ప్రపంచ పర్యాటక చిహ్నమైన ఈ మహా వృక్షం కదిరి ప్రాంతానికి గర్వకారణమని కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. గురువారం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో " సత్యభారత్ " నేషనల్ ఫౌండషన్ ఆధ్వర్యంలో ప్రముఖ కవి డాక్టర్ ఉద్దండం చంద్రశేఖర్ అధ్యక్షతన " కదనసింహం కందికుంట" గీతావిష్కరణ సభ నిర్వహించారు. ఈటీవీ పాడుతా తీయగా ఫేమ్ సుధాకర్ ఆలపించిన " కదిరంటే.. కందికుంట గుండెరా" అనే ప్రత్యేక గీతాన్ని ఎమ్మెల్యే అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక ఆధ్యాత్మిక స్థల చరిత్రకు సంబంధించి మరింత ప్రాచుర్యం తేవాలని సంకల్పించామని, అందులో భాగంగా తిమ్మమ్మ మర్రి, వేమన క్షేత్రాలను భావి తరాలు గుర్తుంచుకునేలా అభివృద్ధి చేస్తామన్నారు. కదిరి ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని, ప్రతి ఇంటా ఆర్థిక సుస్థిరాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో నిరంతరం కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈటీవీ పాడుతా తీయగా గాయకుడు సుధాకర్ మాట్లాడుతూ.. ప్రజల కన్నీళ్లు తుడిచే గొప్ప నాయకుడు, ఖాద్రి లక్ష్మినరసింహుని భక్తుడు అయిన ఎమ్మెల్యే కందికుంటకు కదిరి ప్రాంతం గుండెతో సమానమన్నారు. వ్యక్తిత్వ, నాయకత్వ లక్షణాలు, సామాజిక సేవలపై ప్రముఖ కవి చంద్ర శేఖర్ రచించిన పాట గొప్పగా ఆలోచింపజేస్తుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి, పూలమాల, శాలువా, సన్మాన పత్రతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో సత్యభారత్ ఫౌండషన్ ప్రతినిధులు చింతా నాగరాజు, రమేష్, కర్షక కవి ఆకుల రఘురామయ్య, దివాకర్, శరత్ తదితరులు పాల్గొన్నారు.



కదిరంటే.. కందికుంట గుండెరా..అనే ప్రత్యేక గీతాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కందికుంట

## నూతన సంవత్సర శుభాకాంక్షల వెల్లువ

### - నాయకులు, కార్యకర్తలతో కిటకిటలాడిన ప్రజాప్రతినిధుల కార్యాలయాలు

ఓబుళదేవరచెరువు, జనవరి 1, ప్రభాతవార్త :

ఆంగ్ల నూతన సంవత్సరం జనవరి మొదటిరోజు గురువారం కార్యకర్తలు, నాయకులు తాకిడితో ప్రజాప్రతినిధులు ఇల్లు, కార్యాలయాలు కిటకిటలాడాయి. పుష్పగుచ్ఛాలు, పూలమాలలు, శాలువలు, నోటు పుస్తకాలు, పూల మొక్కలు తదితర వాటిని తీసుకువెళ్లి ప్రముఖలకు ఆంగ్ల నూతన సంవత్స శుభాకాంక్షలు వెల్లువలా కురిపించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. మండలం నుంచి వేరువేరుగా టిడిపి నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక వాహనాల్లో అనంతపురంలో ఉన్న పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, పివీకేకే ఛైర్మెన్ పల్లె క్రిష్ణకిశోర్‌రెడ్డి, బీసి సంక్షేమ శాఖా మంత్రి శ్రీమతి సవిత, హిందూపురం ఎంపీ బికే పార్థసారధిలను పుష్పగుచ్ఛాలు, శాలువలు, పూలమాలలు, నోట్ బుక్కులు, పెన్నులు, పూలమొక్కలు అందించి శుభాకాంక్షలు తెలియచేశారు. మండల కన్వీనర్ జయచంద్ర, జడ్పీటిసి మాజీ సభ్యుడు పిట్టా ఓబుళరెడ్డి, సింగిల్ విండో ఛైర్మెన్లు శివారెడ్డి, తుమ్మల మహబూబ్ బాష, రాష్ట్ర వెల్ఫేర్ బోర్డు డైరక్టర్ నారపరెడ్డి, మార్కెట్ యార్డ్ డైరక్టర్లు ప్రవీణాగోపినాథ్‌రెడ్డి, నిజాం, కంచి సురేష్, మస్తానమ్మ, పార్లమెంట్ రైతు మీడియా కోఆర్డినేటర్ జాకీర్ అహ్మద్, మాజీ కన్వీనర్ రాజారెడ్డి, రామానాయుడు, నియోజకవర్గ బీసి సెల్ ప్రధాన కార్య దర్శి ఇడగుట్ట ఆంజనేయులు, నాయకులు రంగారెడ్డి, అంజిన్‌రెడ్డి, సాంబశివారెడ్డి, బాలక్రిష్ణారెడ్డి, చన్నకేశవులు, షానవాజ్, షమూన్, నాగరాజు, చాంద్‌బాష, షబ్బీర్, శ్రీనివాసులు, పీట్ల నాగరాజు, ఇర్షాద్, గంటా శ్రీనివాసులు, మహేశ్వర్‌రెడ్డి, షేక్ ఇర్ఫాన్, పిఏసిఎస్ సిఈఓలు రామ్మో హన్, రామంజినేయులు ఫీల్డ్ అసిస్టెంట్లు , ప్రభుత్వ ఉద్యోగులు తరలివెళ్లి శుభాకాంక్షలు తెలియచేశారు.



మంత్రి సవితకు శుభాకాంక్షలు తెలియచేస్తున్న నాయకులు



ఎమ్మెల్యే సింధూర, మాజీ మంత్రి పల్లెను గజమాలతో సత్కరిస్తున్న నాయకులు

## బాల్య వివాహాలు రహిత అనంత కోసం అందరూ భాగస్వాములు కావాలి

### - బాల్య వివాహాల నిషేద చట్టం పోస్టర్ల ఆవిష్కరణలో మంత్రి పయ్యావుల కేశవ్

ఉరవకొండ, జనవరి 1 ప్రభాతవార్త

మహిళా శిశు సంక్షేమశాఖ బాల్య వివాహాలు రహిత అనంత కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక ప్రచార కార్యక్రమంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ పిలుపుని చ్చారు. గురువారం బాల్ వివాహ్ ముక్త్ భారత్-100 డేస్ క్యాంపెయిన్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి బాల్య వివాహాల నిషేదిత చట్టం పోస్టర్లను ఆవిష్కరించి సంతకంచేసి సెల్ఫీ పాయింట్‌లో ఐసీడీఎస్ స్థానిక సీడీపీవో డా॥బి.ఎన్.శ్రీదేవి, సూపర్‌వైజర్లు, కార్యకర్తలు, బాలికలతో కలిసి ఫోటో దిగారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ బాల్య వివాహాలవల్ల చదువుకునే వయసులో బాలికల భవిష్యత్తు నాశనమవు తుందని ఎన్నో రకాల అనారోగ్య సమస్యలు ఎదుర్కొని ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. సీడీపీవో డా॥బి. ఎన్.శ్రీదేవి మాట్లాడుతూ బాలికలు బలంగా ఉండాలని అప్పుడే బలమైన భారతదేశం తయార వుతుందన్నారు. బాలికలకు భరోసా కలిస్తే ఎంతటి క్లిష్టమైన లక్ష్యాన్నైనా సునాయాసంగా చేరుకో గలరన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు రాజ ేశ్వరి, అరుణ, రబియా, పుష్ప, విజయ, పద్మ, సురేఖ, కార్యాల య ఉద్యోగి ధనశేఖర్, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



సెల్ఫీ పాయింట్‌లో ఐసీడీఎస్ సిబ్బందితో మంత్రి పయ్యావుల కేశవ్

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

### - ఎమ్మెల్యే, రాష్ట్ర టిడిపి అధ్యక్షులను అభిమానులు, కార్యకర్తలు సన్మానం

అగళి, జనవరి 1 ప్రభాతవార్త

నూతన సంవత్సరం 2026ను పురస్కరించుకుని నూతన సంవత్సర వేడుకలను నిర్వహించిన అనంతరం కార్యకర్తలు, నాయకులు ఎమ్మెల్యే ఎంఎస్.రాజును, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామిని శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. నూతన సంవత్సరం సందర్భం గా గుండుమల తిప్పేస్వామి ఇంటి ముందు నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేశారు. అదే విధంగా ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్‌లో సైతం కొత్త సంవ త్సరంను పురస్కరించుకుని కేక్ కట్ చేసి ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుని అభినందనలు తెలుపుకున్నారు. కొత్త సంవత్సరంలో సైతం అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహిస్తామని ఈ సందర్భంగా నాయకులు తెలిపపారు. అభివృద్ధి, సంక్షే మానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిరునామా అని అలాగే మడకశిర నియోజకవర్గాన్ని సైతం అభివృద్ధి సంక్షేమానికి చిరునామాగా నిలుపుతామన్నారు. మండల ంలోని నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో కొత్త సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు.



రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులను సన్మానిస్తున్న దృశ్యం



ఎమ్మెల్యే ఎంఎస్.రాజును సన్మానిస్తున్న దృశ్యం

## పింఛను పంపిణీపై వివాదం ః ఫోన్‌లో రెచ్చిపోయిన అధికారి

యాడికి(తాడిపత్రి),జనవరి1,ప్రభాతవార్తః ఇంటింటికి పంపిణీ చేయాల్సిన పింఛన్లు వికలాంగులకైనా వీధిలోకి రప్పించి పంపిణీ చేస్తున్నారని ఓ వ్యక్తి ప్రశ్నించడంపై తీవ్ర వివాదం నెలకొంది. యాడికిలోని నారాయణస్వామి కాలనీలో లబ్ధిదారులను ఒకేచోటికి పిలిపించి సిబ్బంది పంపిణీ చేస్తున్న విధానాన్ని రాము అనే వ్యక్తి తన చరవాణిలో చిత్రీకరించాడు. దీంతో ఈ విషయాన్ని ఐకేపీకి చెందిన పంపిణీ సిబ్బంది సంబంధిత శాఖ అధికారి అయిన ఏపీఎం దృష్టికి తీసుకొని పోయారు. ఫలితంగా ఏపీఎం చంద్రశేఖర్ తన చరవాణి నుంచి సదరువ్యక్తితో మాట్లాడుతూ రెచ్చిపోయారు. మహిళలు పింఛను పంపిణీ చేస్తుంటే ఫోటోలు తీస్తావా..నీవేమైనా యాడికిని ఉద్దరిస్తావా..ఆమెతో పెట్టుకుంటే నీవే ఇబ్బంది పడతావు..నీకు ఫోటోలు తీసేందుకు యా లం..కొడుకు అధికారం ఇచ్చాడు అంటూ రాయలేని బాషలో మాట్లాడుతూ ఏపీఎం ఊగిపోయారు. ఏమి తమాషా దె..తావా..! నా గురించి తెలియదేమో తెలుసుకో..ఈ ఉద్యోగం అయితే నా ఆ.., లేకపోతే ఇంకో ఆ..,ఇంకోసారి మా సిబ్బందిని ఫోటోలు తీశావంటే మక్కిలు ఇరగకొడతా.. అంటూ ఏపీఎం ఉగ్రరూపం చూపించారు. మా కార్యాలయం కాటికి వస్తావా..నన్నే మీ ఇంటి వద్దకు రమ్మంటావా..తమాషా చేస్తావా అంటూ భయపెట్టే ప్రయత్నం చేశారు. ఇదంతా ఒక ఎత్తైతే సదరు పింఛను పంపిణీ సిబ్బందితో పోలీసులకు ఫిర్యాదు చేయించి ఫోటోలు తీసిన రాము ను స్టేషన్‌కు పిలిపించే ప్రయత్నం చేయడం గమనార్హం. ఈ విషయంపై ఏపీఎం చంద్రశేఖ ర్‌ను ఓ మండల స్థాయి అధికారివై ఉండి అలా మాట్లాడం భావ్యమా అని వివరణ కోరగా మా మహిళా సిబ్బందిని ఫోటోలు తీయడం తప్పుకదా..కావాలంటే మా మహిళా సిబ్బందితో మాట్లాడండి అంటూ పేర్కొనడం విశేషం.



వీధిలోనే పింఛను పంపిణీ చేస్తున్న సిబ్బంది

## అనంతపురం ఎంపి అంబికా లక్ష్మినారాయణకి వెల్లువెత్తిన నూతన సంవత్సర శుభాకాంక్షలు

అనంతపురం, జనవరి 1 ప్రభాతవార్త బ్యూరో

నూతన సంవత్సరం సందర్భంగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మినారాయణకి సిల్క్ బోర్డు, ఓబిసి కమిటీ, స్కిల్ డెవలప్మెంట్ టెక్స్టైల్స్ మెంబర్‌కి శుభాకాంక్షలు పెద్ద ఎత్తున నూతన సంవత్సర శుభాకాంక్షలు వెలువెత్తాయి. గురువారం ఉదయం నుంచి సాయంత్రం దాకా అనంతపురం ఎంపీ కార్యాలయం మరియు స్వగృహంలో ప్రజాప్రతినిధులు, పలువురు జిల్లా, మండల అధికారులు, కూటమి నాయకులు, సామాన్య ప్రజలు పెద్ద ఎత్తున ఎంపీని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. అనంతపురం ఎంపీ కూడా తనను కలిసిన వారితో ఆప్యాయంగా మాట్లాడుతూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజే శారు. ఈ సందర్భంగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ.. నూతన సంవత్సరంలో అన్నింటా శుభాలు జరుగుతాయని ఆశిస్తున్నా మన్నారు. ప్రజలకు, కూటమి కార్యకర్తలకు, నాయకులకు, ప్రజా ప్రతినిధు లకు అధికారులకు ఆయుష్షు, ఆరోగ్యాలు, ప్రజలకు మరిన్ని పనులు చేయడానికి భగవంతుడు అవకాశం ఇవ్వాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, రాష్ట్రపతికి ప్రతి ఒక్కరికి పేరుపేరునా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతపురం ఎంపీని కలిసిన వారిలో ప్రజాప్రతినిధులు, పలువురు అధికారులు, కూటమి నాయ కు లు, వివిధ సంస్థల ప్రతిని ధులు, వివిధ కుల సంఘాల నాయకులు, వివిధ రకాల ఉద్యోగ, ఉపా ధ్యాయ సంఘాల నాయకులు, కేంద్ర రాష్ట్ర ఉద్యోగుల సంఘం నాయకులు మరియు సామాన్య ప్రజలు ఉన్నారు.



అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మినారా యణ ఇంటి వద్ద నూతన సంవత్సర వేడుకలు

## ఘనంగా కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ జన్మదిన వేడుకలు

### - భారీగా తరలివచ్చి ఎమ్మెల్యేకు జన్మదినశుభాకాంక్షలుతెలిపిన టిడిపి శ్రేణులు, అధికారులు
### - ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా కదిరిలో పలుసేవకార్యక్రమాలు

కదిరి, జనవరి 1 ప్రభాతవార్త

కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ జన్మదిన వేడుకలను ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. గురువారం పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున టిడిపి శ్రేణులు, అధికారులు తరలివచ్చి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్‌కు పుష్పగు చ్చాలు, పూల బొకేలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి శ్రేణుల మధ్య ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ జన్మదిన సందర్భంగా టిడిపి శ్రేణులు నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించారు

కదిరిలో సేవా కార్యక్రమాలు ఏర్పాటు కదిరి పట్టణం పివిఆర్ గ్రాండ్ నందు కౌలేపల్లి కి చెందిన నిరుపేద 100 కుటుం బాలకు సన్నబియ్యం ప్యాకెట్లు పంపిణీ చేశారు, అనంతరం హిందూపురం రోడ్లో గల మాధవ గురుకులంలో ఉన్న 50 మంది పిల్లలకు అన్నదాన కార్యక్రమం నిరుపేదలకు తోడ్పాటు అందించారు. నిరంతరం ప్రజలకు సేవ చేస్తు, నియోజవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని పలువురు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దిల్షాదు న్నీసా బాహుద్దీన్, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్



మాధవ గురుకులంలో విద్యార్థులకు అన్నం వడ్డిస్తున్న ఎమ్మెల్యే